ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, ఆగస్టు 20, 2009

తొమ్మిదవ సమావేశము, సంపుటము VI నంబరు 1

విరోధినామ సంవత్సర శ్రావణ బ.15

**THURSDAY, THE 20TH AUGUST, 2009**

**NINTH SESSION, VOLUME VI, NO.1**

**29 SRAVAN, 1931 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్శింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
### గురువారం, ఆగస్టు 20, 2009

విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
విషయం : వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు :

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు :

4. సభా సమక్షంలో ఉంచిన పత్రము :

5. సభాకార్యక్రమము :
విషయం: గౌరవ సభ్యుల పలుచని హాజరు గురించి.

6. ప్రత్యేక ప్రస్తావనలు :

7. సభాకార్యక్రమము :
విషయం : లఘుచర్చలలోని వివిధ విషయములపై చర్చ పూర్తిచేయుట గురించి.

8. అనధికార తీర్మానములు :

9. లఘుచర్చ :
విషయం : రాష్ట్రంలోని కరువు పరిస్థితిపై చర్చ (అనుబంధము).

10. సభా కార్యక్రమము :
విషయం : రాష్ట్రంలో నెలకొన్న కరువుపై లఘుచర్చలో దొర్లిన కొన్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యల గురించి.

11. సభా కార్యక్రమము :
విషయం: రాష్ట్రంలో నెలకొన్న కరువుపై లఘుచర్చలో దొర్లిన కొన్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యల గురించి.
(కొనసాగింపు)

12. రాష్ట్రంలోని కరువుపై లఘుచర్చలో దొర్లిన కొన్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యలపై గౌ. చైర్మెన్‌గారి రూలింగ్ :

*****

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఆగస్టు 20వ తేది, గురువారము**

**తొమ్మిదవ సమావేశపు పదమూడవరోజు**

**(సభ ఉదయం గం.10.00 లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మెన్ ఉన్నారు.)**

### సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లి): అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం. కల్తీ కల్లు తాగి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మరణాలు సంభవిస్తున్నాయి. ఈ అంశాన్ని చర్చించడానికి గాను మేము వాయిదా తీర్మానం ఇచ్చాం. కల్తీ కల్లు విషయంలో పెద్ద రాకెట్ ఉంది. ఇందులో పొలిటికల్ లీడర్లు, కంట్రాక్టర్లు, అధికారులు అంతా కుమ్మక్కై అందరి ఆరోగ్యం పాడు చేస్తున్నారు. ఆడవాళ్లు కూడా ఈ కల్తీ కల్లు తాగి ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో టి.వి.ల్లో చూపిస్తున్నారు. కాబట్టి ఈ వాయిదా తీర్మానాన్ని ఆమోదించి, చర్చకు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: You come with a notice under different rule, then, we will see.

The Adjournment Motion given notice of by Sri Puvvada Nageswara Rao Garu and others regarding failure of the Government to control consumption cheap liquor and toddy leading to deaths of the people in the State has been disallowed.

The second Adjournment Motion given notice of by Sri Cherupally Seetha Ramulu Garu regarding failure of the Government in controlling deaths of poor people due to consumption of illicit liquor and toddy and need to sanction ex-gratia to kith and kin of the victims in Hyderabad City has been disallowed.

The third and last Adjournment Motion given notice of by Sri B. Mohan Reddy Garu and others regarding need to implement the unified service rules to Teachers working in Mandal and Zilla Parishad Schools in the State has also been disallowed.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) : అధ్యక్షా, కల్తీ కల్లు తాగి ఆరుగురు చనిపోయారు. 350 మంది హాస్పిటల్‌లో ఉన్నారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ. గతంలో ప్రభుత్వం జి.ఓ. నంబరు 747 విడుదల చేసింది. దాని ప్రకారం 50 కి.మీ. పరిధిలో చెట్లు లేని ప్రాంతాల్లోనే కల్లు దుకాణాలు తెరవాలి. కాని ఇష్టానుసారంగా కల్తీ దుకాణాలు పెట్టి, కల్తీ కల్లు అమ్ముతున్నారు. కాబట్టి కల్తీ కల్లు నిరోధానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించడం మంచిదనే ఉద్దేశ్యంతో మేము వాయిదా తీర్మానం ఇచ్చాం. దాన్ని ఆమోదించి, చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇది జరిగి చాలా రోజులయింది. మీరు కనీసం ఎస్.ఎన్.క్యూ. కూడా ఇవ్వవలేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : చాలా రోజులు కాలేదు సార్. నాల్గైదు రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు ఇవి.

MR. CHAIRMAN: We will discuss. కాలింగ్ అటెన్షన్ కింద ఇవ్వండి. No adjournment motions. You know the Rules on adjournment motions. Recently occurred means, within 24 hours. Anyway, come with different form.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, ఉపాధ్యాయుల సర్వీసులకు సంబంధించి ఏకీకృత సర్వీసు నిబంధనలు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులెదుర్కొంటున్నారు....

మిస్టర్ ఛైర్మన్ : మోహన్‌రెడ్డిగారూ, అది రెండు సంవత్సరాల నుండి కేంద్రం వద్ద పెండింగులో ఉంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి :అవును సార్. మేము కాంప్రమైజ్ అయి, కొంత వెనక్కి తగ్గాము, ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు, కాబట్టి వారితో సహకరించాలనే ఉద్దేశ్యంతో. సర్వీసు నిబంధనలు లేకపోవడం వల్ల కీలకమైన డిప్యూటీ డిఇఓ, ఎంఇఓ, డిఇఓ పోస్టులు అనేక సంఖ్యలో భర్తీ కాకుండా ఉన్నాయి. ఒక్కొక్క వ్యక్తికి డిప్యూటీ డిఇఓ, ఎంఇఓ, హెడ్ మాస్టర్ వంటి మూడు పోస్టులను అదనంగా అప్పజెప్పుతున్నారు. దీని వల్ల చదువులకు ఆటంకం ఏర్పడుతున్నది.

MR. CHAIRMAN: I have disallowed the adjournment motions.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ పవర్‌ఫుల్ కాంగ్రెస్ గవర్నమెంట్లు ఉన్నాయి. నాయకుడు కూడా పవర్‌ఫుల్. దానికి రోశయ్యగారు మంచి పవర్‌ఫుల్ సపోర్టర్‌గా ఉన్నారు. రూల్స్ లేకుండా ఇబ్బంది అవుతున్నది. అందుకే వాయిదా తీర్మానం పెట్టాం. ఈవేళ ఏయిడెడ్ టీచర్లు ర్యాలీ తీస్తున్నారు. అందులో మహిళా టీచర్లు కూడా ఉన్నారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోండి.

MR. CHAIRMAN: You are entering into discussion. I have not allowed your adjournment Motions. I spoke to the Central Minister on this matter. You remember very well.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : స్థానిక సంస్థలకు సంబంధించి....

MR. CHAIRMAN: I have admitted this question. I will post it under SNQ. The matter was sent to the Department. Next week, it will come up.

## <u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు</u>

## <u>విద్యుత్ కొనుగోలు ఒప్పందాల సవరణ</u>

LCQ No. 111 (2701)

MR. CHAIRMAN: LCQ No. 2701 is postponed at the request of the Member.

**ఆదిమ తెగలకు జనశ్రీ బీమాయోజన పథకం**

LCQ No. 112 (2857)

MR. CHAIRMAN: LCQ No. 2857 is postponed at the request of the Member.

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖమంత్రి) : అధ్యక్షా, క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేసుకునే హక్కు క్వశ్చన్ వేసిన సభ్యుడికి ఉంటుంది. దానికి నేను అభ్యంతరం పెట్టడం లేదు. అయితే కనీసం ముందురోజు అయినా చెప్పితే, అటు మంత్రులకు కాని, ఇటు అధికారులకు గాని ఇన్‌కన్వియన్స్ ఉండదు. ఈ క్వశ్చన్‌కు సంబంధించి సమాచారాన్ని సేకరించడానికి, బ్రీఫ్ చేయడానికి నిన్న, మొన్న అధికారులంతా తమ దైనందిన ఆఫీసు కార్యకలాపాలు పక్కన పెట్టి, ఇక్కడే ఉండిపోయారు. కాబట్టి ఏ మెంబర్ అయినా పోస్ట్‌పోన్ చేయదలచుకుంటే, కర్టసీ కోసం ముందుగా చెప్పితే, ఎవరికీ ఇబ్బంది ఉండదు. పోస్ట్‌పోన్ చేయడానికి నిబంధనలు పర్మిట్ చేస్తాయి. తమరు ఖచ్చితంగా వారి కోరికను మన్నించి నిర్ణయం తీసుకున్నారు, తప్పు కాదు. అయితే ఇన్‌కన్వియన్స్ కాకుండా చూసుకుంటే బాగుంటుంది.

MR. CHAIRMAN: Chairman is obliging Ministers also.

**పాఠ్యపుస్తకాల సరఫరా**

ప్రశ్న నంబరు 113 (2623)

సర్వశ్రీ విటపు బాలసుబ్రమణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం);

గౌ. మైనారిటీల సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ పాఠ్యపుస్తకాల మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

(అ) పాఠ్య పుస్తకాలను సరఫరా చేయడంలో తీవ్ర జాప్యం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) 2009-10 సంవత్సరానికి ఎన్ని పాఠ్యపుస్తకాలను సరఫరా చేశారు? ఇంకా ఎన్ని పుస్తకాలను సరఫరా చేయవలసి ఉంది;

(ఇ) ఇంతవరకు సిబిఎస్ఇ పాఠ్యపుస్తకాలను ముద్రించని విషయం వాస్తవమేనా;

(ఈ) అయితే వాటికి గల కారణాలేమిటి? ఎప్పటిలోగా వాటిని ముద్రించడమవుతుంది?

మైనారిటీల సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ పాఠ్యపుస్తకాల మంత్రి (శ్రీ మహమ్మద్ అహమ్మదుల్లా సయ్యద్) :

(అ) లేదండీ

(ఆ) సరఫరా చేసిన పాఠ్య పుస్తకాల సంఖ్య .... 541.29 లక్షలు (89 శాతం)

ఇంకా సరఫరా చేయవలసిన పాఠ్యపుస్తకాల సంఖ్య .... 65.18 లక్షలు (11 శాతం)

(ఇ) లేదండీ

(ఈ) ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు లేదండీ, ఉత్పన్నం కాదండీ అని అన్నారు. ఇంకా పదకొండు శాతం పుస్తకాలు సప్లయ్ చేయలేదన్నారు. అంటే పుస్తకాలు ప్రింట్ కాక సప్లయ్ చేయలేదా, లేకపోతే గోడౌన్ నుండి పంపించడానికి వీలు కాక సప్లయ్ చేయలేదా? మేము ఇటీవల కొన్ని స్కూల్స్‌ను ఇన్‌స్పెక్ట్ చేసి వచ్చాం. మొత్తం తరగతి అంతటికి ఒకే ఒక పాఠ్య పుస్తకం ఉంది. మరి ఆ ఒక్క పుస్తకం కూడా ఎట్లా వచ్చింది? ప్రింట్ అయినా, డిస్ట్రిబ్యూషన్‌లో లోపం ఉందా? రెండవది, మీరు పుస్తకాల ముద్రణను ఏయే ప్రచురణ సంస్థలకు ఆర్డర్లు ఇచ్చారు, ఎంత మందికి ఇచ్చారు? ఆ వివరాలు కనుక చెప్పితే, అసలు గవర్నమెంట్ చేస్తున్న పొరపాట్లు ఏమిటో చెప్పడానికి వీలవుతుంది.

ఉ.10.10

ఈ పాఠ్య పుస్తకాలను మన రాష్ట్రంలోనే ప్రింట్ చేస్తున్నారా లేక ఇతర రాష్ట్రాలలో ప్రింట్ చేస్తున్నారా అనే వివరాలను కూడా మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, పాఠ్య పుస్తకాల సరఫరాలో జాప్యం లేదనే మాట అవాస్తవం . ఎందుకంటే పాఠ్య పుస్తకాలు పూర్తిగా కాదు కదా, సగం కూడా సరసఫరా కాలేదు. బహుశా సమాధానంలో తీవ్ర జాప్యం జరిగిన మాట వాస్తవమేనా అంటే, అంత తీవ్రత లేదు కాని జాప్యం జరిగిన మాట వాస్తవమనే ఉద్దేశ్యంతో అట్లా అన్నారేమో అనేది నాకు అర్థం కావడం లేదు. పాఠ్య పుస్తకాల సరఫరాలో ప్రభుత్వానిది పెద్ద వైఫల్యం . ప్రతి సంవత్సరమూ కూడా ఈ విధంగా జరుగుతూనే వుంది. కాని ప్రతి సంవత్సరమూ ఇంతగా జాప్యం జరగవలసిన అవసరం లేదు.

సిబిఎస్ఇ పెట్టిన తరువాత ఎంత మంది పిల్లలు ఆరవ తరగతిలో ఇంగ్లీషు మీడియంలో చేరుతారో తెలిస్తే తప్ప మనం పుస్తకాల సప్లయ్ ఆర్డర్ ఇవ్వడం సాధ్యం కావడం లేదు. ఏదో ఒక గుండు గుత్తగా లక్షో, లక్షన్నరో పుస్తకాలు ప్రింట్ చేయాలని అనుకోకపోతే పెద్ద సమస్య ఉత్పన్నం అవుతోంది. ఇప్పటికీ 7వ తరగతికి సిబిఎస్ఇ సిలబస్‌కు పుస్తకాలు సరఫరా కాలేదు. మనం చాలా ప్రిస్టేజియస్‌గా సిబిఎస్ఇ సిలబస్‌ను పెట్టుకున్నాము. దీనికి వున్న పెద్ద బలహీనత ఏమిటంటే, పాఠ్య పుస్తకాలు ప్రింట్ చేయడం, తయారు చేయడమంతా ఎస్‌సిఇఆర్‌టి వారు చూస్తున్నారు. ఎస్‌సిఇఆర్‌టి వారు హై స్కూల్స్‌కు సంబంధించిన పుస్తకాలు తయారు చేసే విభాగం మీ కంట్రోల్‌లో వుంది. మీరు ప్రైమరీ స్కూల్స్‌కు సంబంధించిన విభాగం చూస్తున్నారు. ఎస్‌సిఇఆర్‌టి తయారు చేసే పుస్తకాలు హై స్కూల్స్‌కు సంబంధించినవి. హైస్కూల్స్‌కు సంబంధించిన లెక్కవక్కలు మీ దగ్గర వుండడం లేదు. ఈ మధ్య తేడాలు రావడం వల్ల కూడా పుస్తకాలు సరిగా ప్రింట్ కావడం లేదని నేను అభిప్రాయ పడుతున్నాను.

నేను ప్రైమరీ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారిని అడుగుతున్నాను. 1వ తరగతి టెక్స్ట్ బుక్స్ మీరు తీసుకొచ్చారు. అవి భారత దేశంలో వున్న అన్ని రాష్ట్రాలలో వున్న ఒకటవ తరగతి పుస్తకాల కంటే అత్యంత నాసి రకమైనది. ప్రింటింగ్‌లోనే కాదు, క్వాలిటీలో కూడా ప్రమాణాలు లేవు. ఈ టెక్స్ట్ బుక్స్‌కు సంబంధించి చర్చ కాదు కాని, ఏదో ఒక ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. లేకపోతే, టీచర్లను నియమించి, అన్ని సదుపాయాలను ఇచ్చినా, పాఠ్య పుస్తకాలు లేకపోతే ఆ టీచర్లు పాఠాలు ఎట్లా చెబుతారు ?

మిస్టర్ ఛైర్మన్ : నిన్న స్కూల్ ఎడ్యుకేషన్ మీద చర్చ జరిగింది కదా, అప్పుడు ఈ ఇష్యూను రెయిజ్ చేసి వుండాల్సింది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ఈ రోజు నా క్వశ్చన్ వుంది కదా అని నేను రెయిజ్ చేయలేదు. అట్లాగే సిబిఎస్ఇ టెక్స్ట్ బుక్స్‌ను తెలుగులోకి ట్రాన్స్‌లేట్ చేస్తామని అంటున్నారు. దానిని మేము స్వాగతిస్తున్నాము. కాని టెక్స్ట్ బుక్స్‌ను ఎప్పటిలోగా ట్రాన్స్‌లేట్ చేస్తారు ?

( ఈ దశలో మైక్ కట్ చేయబడింది )

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) : అధ్యక్షా, ఉర్దూ పాఠ్యపుస్తకాల సరఫరాలో జాప్యం జరిగిందా లేదా? రెండోది, 1, 3, 5 తరగతులకు సిలబస్ మారిన నేపధ్యంలో జాప్యం జరిగిందని చెబుతున్నాము. పాఠ్య పుస్తకాల సరఫరా చేయడంలో జాప్యం జరిగిందా లేదా?

శ్రీ చేరుపల్లి సీతారాములు : సమాధానం స్పష్టంగా లేదు. సత్యదూరమైన సమాధానం చెబుతున్నారు.

శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా : అధ్యక్షా, టెక్స్ట్ బుక్స్ సరఫరాలో ఆలస్యం కావడానికి కారణాలు ఏమిటంటే, మల్టీ కలర్ పేపర్ ప్రింట్ చేసే హెచ్‌పిఎల్ ఫ్యాక్టరీలో, కలకత్తాలో మార్చి 29వ తారీఖున ఫైర్ యాక్సిడెంట్ అయింది. అందువల్ల మనకు పేపర్ టైమ్‌కు సరఫరా కాలేదు. జూన్ మూడవ వారంలో సరఫరా చేయడం జరిగింది. రెండో కారణం ఏమిటంటే, 1, 3, 5 తరగతులకు ప్రభుత్వం సిలబస్‌ను మార్చి కొత్త సిలబస్‌ను పెట్టడం జరిగింది. ప్రైమరీ క్లాసెస్‌కు టెక్స్ట్ బుక్స్ మల్టీ కలర్‌లో ప్రింట్ చేస్తారు. ఆ పేపర్ మనకు సరియైన టైమ్‌లో రాకపోవడం వల్ల ఆలస్యమైంది. ఇక రామి రెడ్డి గారు అడిగిన దానికి సమాధానం ..

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఫ్యాక్టరీ కాలిపోతే ఏమి చేస్తాం ? మనకు పేపర్ ఇప్పుడొచ్చింది.

( సభలో నవ్వులు )

మీకు సమాధానం నేను ముందరే చెప్పేస్తాను. లేకపోతే మీరు మళ్లీ సప్లిమెంటరీ అంటారు. సుబ్బారెడ్డి గారు అడిగిన దానికి సమాధానం, ఉర్దూ పాఠ్య పుస్తకాలను ప్రింట్ చేసి, 100 శాతం వారికి సప్లయ్ చేయడం జరిగింది. ఇక సుబ్రహ్మణ్యం గారు అడిగిన దానికి, 7వ తరగతికి సంబంధించి, సిబిఎస్ఇ పుస్తకాలు 15.14 లక్షలు – మొత్తం ప్రింటింగ్ పూర్తి చేయడం జరిగింది.

శ్రీ బి. మోహన్ రెడ్డి : 6వ తరగతి పుస్తకాలు ఎప్పటిలోగా ఇస్తారు ?

శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా : ఈ రోజుకు వున్న పొజిషన్, 100 శాతం అయిపోయింది.

శ్రీ బి. మోహన్ రెడ్డి : కాలేదని నేను చెబుతున్నాను. ఎప్పటిలోగా ఇస్తారు ?

శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా : అయిపోయింది, సప్లయ్ చేస్తున్నాము.

శ్రీ పి. సుధాకర రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : ప్రింటింగ్ సరే, అయిపోయింది. సరఫరా ఎప్పుడు చేస్తారు ?

శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా : రెండు రోజులలో పాఠశాలలకు చేరతాయి.

శ్రీ దాచూరి రామిరెడ్డి : మీరు ప్రైవేటు కంపెనీలకు ప్రింటింగ్‌కు ఇచ్చారు. డిస్ట్రిబ్యూషన్‌ను మీరే పెట్టుకోవాలి. కాని డిస్ట్రిబ్యూషన్‌కు కూడా వారికే ఆర్డర్ ఇవ్వడం వల్ల వారు బ్లాక్ చేసుకుని అమ్ముకుంటున్నారు.

## <u>బిల్లు కలెక్టర్లు, కారోబార్ల సర్వీసుల క్రమబద్ధీకరణ</u>

ప్రశ్న నెం.114 (2585)

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లి) ;

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా;

(అ) గ్రామ పంచాయతీలలో 15, 20 సంవత్సరాలకు పైబడి పనిచేస్తున్న బిల్ కలెక్టర్లు, కారోబార్ల సర్వీసులను క్రమబద్ధీకరించడానికి ఏమైనా ప్రతిపాదన వుందా ;

(ఆ) అయితే, వారి సర్వీసులను ఎప్పటిలోగా క్రమబద్ధీకరించడమవుతుంది ?

పంచాయతీరాజ్ శాఖా మంత్రి (శ్రీ బొత్సా సత్యనారాయణ) :

(అ) అవునండీ
గ్రామ పంచాయతీలలో గత అనేక సంవత్సరాల నుండి 10823 మంది పార్ట్ టైమ్ సిబ్బంది పనిచేస్తున్నారు. 1994లోని 2వ చట్టం, 22-4-1994 తేదీ గల ఆర్థిక (ఎఫ్‌డబ్ల్యు పిసి 3) శాఖ, జిఒఎంఎస్ నెం 212, 23-7-1997 తేదీ గల ఆర్థిక (పిసి 3) శాఖ జిఒ పి నెం 112 వారి సర్వీసుల క్రమబద్ధీకరణను ఖచ్చితంగా నిబంధిస్తున్నది.

(ఆ) వారి సర్వీసులను క్రమబద్ధీకరణ చేయడమనేది ఒక నిరంతర ప్రక్రియ. వివిధ క్యాటగిరీల క్రింద గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న 10823 మంది వ్యక్తులలో దాదాపు 500 మంది సర్వీసులను క్రమబద్ధీకరించడమయినది. మిగతా సిబ్బంది ఎంఎస్ నెం 212, 112 జిఒల నిబంధనలను నెరవేర్చినపుడు వారి సర్వీసులను క్రమబద్ధీకరించడమవుతుంది.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, మొట్టమొదటిసారిగా మంత్రి గారు క్రమబద్ధీకరించే విషయంలో అవునని చెప్పారు. దాని కోసం మన ప్రియతమ నాయకులు, గౌరవ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారికీ, గౌరవనీయ మంత్రి గారికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. 10823 మందిలో 500 మంది సర్వీసులను మాత్రమే

క్రమబద్ధీకరించామని అన్నారు. జిఒ 212, 112 ప్రకారం చేస్తామని అన్నారు. నేను కోరేది, 15 సంవత్సరాల నుంచి బిల్ కలెక్టర్లు కాని, కారోబార్లు కాని, అటెండర్లు కాని, ఇంటర్మీడియట్, టెంత్ క్లాస్ పాసయి, కన్ఫర్మ్ కాకుండా పనిచేస్తున్నారు. నాకు తెలిసి 4000 – 5000 మంది క్వాలిఫైడ్ పీపుల్ వున్నారు. వీరందరూ ప్రభుత్వాన్ని కోరుతున్నదేమిటంటే, క్వాలిఫైడ్ పీపుల్‌ను కన్ఫర్మ్ చేయమని. తెలుగు గంగ ప్రాజెక్ట్‌లో, కడప, కర్నూలులో 50 మంది పని చేస్తున్నారు. వారందరి సర్వీసులను కూడా క్రమబద్ధీకరించమని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : సర్, మంత్రి గారు జిఒ 212, 112లను గతంలో మాతో చర్చించిన తరువాతనే విడుదల చేయడం జరిగింది. అప్పటికీ, ఇప్పటికీ, పరిస్థితులు మారిపోయాయి. మేము సర్వీసులను రెగ్యులరైజ్ చేయమని ఎప్పుడు అడిగినా ఆ జిఒలను గురించే చెబుతారు. అవి ఎప్పుడో 1993లో ఇచ్చినవి కాబట్టి మారిన పరిస్థితులకు అనుగుణంగా కొత్త నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను. వారి సర్వీసులను క్రమబద్ధీకరించవలసిన బాధ్యత మీ మీద వుంది. మీరు వారి సర్వీసులను కనుక క్రమబద్ధీకరించనట్లయితే వారికి పెన్షన్లు కాని, జిపిఎఫ్ వంటి బెనిఫిట్స్ రావు. వారు గత 20, 25 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు.

శ్రీ పి. సుధాకర రెడ్డి : పంచాయతీరాజ్ పాఠశాలల్లో 2 0, 30 సంవత్సరాల నుంచీ కంటింజెంట్ ఉద్యోగాలు చేస్తున్నారు. 112, 212 జిఒల ద్వారా వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయకపోవడం వల్ల వారు ఇబ్బందుల పాలవుతున్నారు. వారిని కూడా రెగ్యులరైజ్ చేసే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఏమైనా వుందా ?

ఉ. 10.20

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, సభ్యులు అడిగిన దానికి గత 15 సంవత్సరాల క్రిందట గ్రామపంచాయితీ వారు ఆదాయవ్యయాలకు సంబంధించి వారికి ఉన్న అవకాశాలను బట్టి తాత్కాలిక ఉద్యోగులను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా చాలా గ్రామాలలో ఎలక్ట్రీషియన్స్, పారిశుద్ధ్య పరిపాలన క్రింద బిల్ కలెక్టర్స్ రకరకాల అవసరాలనుబట్టి ఆదాయాన్ని బట్టి తీసుకున్నారు. పంచాయితీలు క్వాలిఫికేషన్ ఉన్నా లేకున్నా రాజకీయ అవసరాల కోసం, స్థానిక పరిస్థితుల కోసం వారిని తీసుకోవడం జరిగింది. 10,823 మంది మంది మొత్తం ఉన్నారని లెక్కల్లో ఉంది. ఇందాకే ఉత్తర్వు నెం:112, 212 అని అన్నారు. అందులో ఒక ఉత్తర్వు ప్రకారంగా 5 సంవత్సరాల నుండి కంటిన్యూగా ఆ క్యాడర్ పోస్టులో ఉండేవారు ఆ జిల్లాల్లో ఖాళీలు ఉంటే కటాఫ్‌డేట్ 95 రోజులు ఇచ్చి ఆ కటాఫ్ డేట్ వరకూ ఉన్న వారిని క్రమబద్ధీకరణ చేయాలని నిర్ణయించడం జరిగింది. ఇంకా కొన్ని పోస్టుల్లో టెంపరరీగా చేస్తున్నవారికి 10 సంవత్సరాల నుండి పని చేసే వారైతే కటాఫ్ డేట్‌కి రెగ్యులరైజ్ చేయాలని నిర్ధేశించడం జరిగింది. ఇప్పటికి 500 మందిని చేశాము. ఇదీకాకుండా, ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. 24న ఒక సమావేశం ఏర్పాటు చేస్తున్నాము, అందులో మొత్తం అన్ని పంచాయితీ సెక్రటరీస్, పార్ట్‌టైమ్ కాంట్రాక్ట్ బేసిస్‌లో చేస్తున్న అందరూ కలిపి 10,823 మంది ఉన్నారు. వీరిలో బిల్ కలెక్టర్స్ మొదలైనవారున్నారు. సదరు ఉత్తర్వు ప్రకారంగా, ఎవరు అర్హులుగా ఉన్నారో వారందరిని తీసుకున్నాము. మండలాలు, జిల్లా పరిషత్తులలో ఉన్న జూనియర్ అసిస్టెంట్స్ ఈ శాఖ క్రిందకు వస్తారు. మిగతా వారు స్కూల్ ఎడ్యుకేషన్ క్రిందకు వస్తారు. జిల్లా పరిషత్తు, ప్రైమరీ స్కూల్స్‌లో చేస్తున్నవారిని కూడ ఇందులో తీసుకువచ్చి ముఖ్యమంత్రిగారితో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్: 24న సమావేశం ఉంది.

**ఆత్మకూరు - కడపల మధ్య నాలుగు వరుసల రోడ్డు**

ప్రశ్న నెం: 115 (2639)

సర్వశ్రీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రారెడ్డి (నెల్లూరు), విటపు బాలసుబ్రమణ్యం, దాచూరి రామిరెడ్డి;

గౌ. రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ఆత్మకూరు, నెల్లూరు, కడప పట్టణాల మధ్య 4 లైన్ల రోడ్డును వేయడానికి శంఖుస్థాపన చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ప్రస్తుతం అది ఏ దశలో ఉంది;

ఇ) దానిని ఎప్పటిలోగా ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుంది?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి):

అ) అవునండి, నెల్లూరు గుత్తి రోడ్డుపై 0/9 నుండి 195/000 కిలోమీటర్ల మధ్య నెల్లూరు జమ్మలమడుగు సెక్షనులో మాత్రమే 4 లైన్ల రోడ్డును వేయడానికి శంఖుస్థాపన చేయడం జరిగింది.

ఆ) పూర్తిచేసిన ఆర్ఎఫ్ క్యూలను స్వీకరించడానికి 29-8-09 చివరి తేదిగా నిర్ణయించి, రిక్వస్ట్ ఫర్ క్వాలిఫికేషన్‌ను ఆహ్వానిస్తూ ప్రకటనను జారీ చేయడం జరిగింది.

ఇ) ఈ పనిని 2010 ఫిబ్రవరి నాటికి ప్రారంభించి 2013 ఫిబ్రవరి నాటికి పూర్తి చేసే అవకాశముంది.

శ్రీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రారెడ్డి : బద్వేల్ నుండి నెల్లూరు వరకు రోడ్డు మీద ప్రయాణీకులు చాలా అవస్థలు పడుతున్నారు. ఈ మధ్య ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్‌గారికి చెప్పడం జరిగింది. ఫిబ్రవరి 27కి ముందు అంటే ఎన్నికలకు ముందు శంఖుస్థాపన చేశారు. అప్పుడు అందరూ ఫోర్‌లైన్ రోడ్డు వస్తుందని సంతోషించారు. మంత్రిగారు మాట్లాడుతూ, వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో ప్రారంభం చేస్తామన్నారు. ఇంత ఆలస్యం ఎందుకు, ఎస్టిమేషన్ విలువ ఎంత? త్వరగా పూర్తి చేసి ఈ హెవీ లారీల బారి నుండి కాపాడాలని కోరుతున్నాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, గతంలో చర్చ జరిగింది. మాకు ఈ కృష్ణపట్టణం పోర్ట్ వచ్చిన తరువాత కడప నుండి ఓబులాపురంవైపు లారీలు పెద్దఎత్తున వస్తున్నాయి. పోర్ట్ రావడం, లారీలు రావడం రెండిటినీ పరిశీలించి ముందుగా రోడ్డు వేసి ఉంటే బాగా ఉండేది. 2013కి పూర్తి అవుతుందన్నారు. చాలా ఆలస్యం అవుతోంది. అప్పటివరకూ 200 మంది చనిపోయే అవకాశం ఉంది. కాబట్టి త్వరితగతిన పూర్తి చేయడానికిగాను ఆస్కారం ఉందా?

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ (కృష్ణా) : అన్ని దారులు కడపవైపు దారి తీస్తున్నాయి. కడప చుట్టూ ఔటర్ రింగ్‌రోడ్లు వస్తున్నాయి. కడప....

(అంతరాయం)

ఎన్‌హెచ్ 9 రోడ్డులో హైదరాబాద్ నుండి విజయవాడ వరకూ చాలా తీవ్రమైన ప్రమాదం ఉంది.

(అంతరాయం)

శంఖుస్థాపన, టెండర్స్‌అని అంటున్నారు. పని జరగడంలేదు. దానిని మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతు న్నాను.

MR. CHAIRMAN: Please put separate question. I am not allowing. The Minister need not answer on National Highway No.9.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఈ నాలుగు రోడ్లకు సంబంధించిన విషయంలో బాధితులకు నష్టపరిహారా నికి సంబంధించిన ప్యాకేజ్ క్రింద వివరాలను తెలపవలసిందిగా కోరుతున్నాను. నల్గొండ జిల్లాకి సంబంధించిన విషయం ఉంది. నాలుగు రోడ్ల విస్తరణ సమస్య. బాధితులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ప్యాకేజ్ వివ రాలు ఉంటే, వారు కన్విన్స్ కావడానికి అవకాశం ఉంది. వివరాలు తెలపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి : ఈ రోడ్డు పిపిపి ప్రాజెక్ట్‌కి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జూన్‌లో అనుమ తిని ఇచ్చింది. మైపాడు, నెల్లూరు, బళ్లారి, బాంబె యంయన్‌బిబి.,రోడ్డులో భాగంగా నెల్లూరు, గుత్తి రోడ్డు సెక్షన్‌లో నెల్లూరు, జమ్మలమడుగు 194 కి.మీ. ఉంది. ఈ రోడ్డుని పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పద్ధతిలో కేంద్రప్రభుత్వం, అవసరమయితే రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్ ద్వారా అందించే సహాయంతో చేపడతాము. అదే విధంగా, నెల్లూరు, జమ్మలమడుగు సెక్షన్‌లో ట్రాఫిక్ రద్దీ దృష్టిలో ఉంచుకొని 0/9 కి.మీ నుండి 195/0 వరకూ ప్రస్తుతం ఉన్న టూ లైన్ రోడ్డును ఫోర్ లైన్ రోడ్డుగా చేయాలని నిర్ణయించాము. జమ్మలమడుగు, గుత్తి సెక్షన్ ట్రాఫిక్ రద్దీ దృష్టిలో ఉంచుకొని టూ లైన్ రోడ్డును నిర్మించాలని ప్రతిపాదించడం జరిగింది. ప్రభుత్వ టోల్ పాలసీ ప్రకారంగా టూ లైన్ రోడ్డు మీద ప్రభుత్వం టోల్ వసూలు చేయడం లేదు. ఈ రోడ్డు కన్‌స్ట్రక్షన్ మెజర్స్ లూయిస్ బర్గర్ గ్రూప్ సమ ర్పించిన టెక్నో ఎకనమిక్ ఫీజిబిలిటి స్టడీ రిపోర్ట్ ప్రకారంగా ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.960 కోట్లు. వయ బిలిటి గ్యాప్ రూ.337 కోట్లు, మొత్తం వ్యయంలో 35 శాతం. కన్‌స్ట్రక్షన్ పిరియడ్ 20 సంవత్సరాలు ఉంటుంది. సవివరమైన ఫీజిబిలిటి రిపోర్ట్ తయారీలో ఉంది. ఈ రోడ్డులో సగం బద్వెల్, మైదుకూరు వద్ద బైపాస్ రోడ్డు నిర్మి స్తున్నాము. ప్రీ క్వాలిఫికేషన్ నోటిఫికేషన్‌ని 25.2.09న జారీ చేశాము. గడువు 29.8.09వరకూ ఉంది. భూ సేక రణ యుటిలిటి షిఫ్ట్ చేయడానికి కన్సల్టెన్సీ సర్వీస్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు పరిపాలనాపరమైన అనుమతి మంజూరు చేసింది. కడప నుండి ఓబులాపురం లారీలవల్ల ఎక్కువగా సమస్య ఉందన్నారు. కాబట్టి త్వరగా దీనిని పూర్తి చేయడానికి అవకాశం ఉందాఅని అడిగారు. 2012 జూన్ వరకూ పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

ఉ.10.30

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, రోడ్డు వెడల్పు చేయడంలో ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చే ప్యాకేజీ గురించి సమాధానం రాలేదు. వాళ్లు చాలా ఆందోళనకు గురి అవుతున్నారు కాబట్టి మంత్రి గారిని సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Sitaramulu Garu, this is the road between Atmakoor and Kadapa. Do you have any specific complaint with you?

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఏ ప్రాంతంలోని నిర్వాసితులకైనా ప్యాకేజి కావాలి కదా.

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, రోడ్డు వెడల్పులో ఇళ్లు పోగొట్టుకున్న నిర్వాసితులకు ఇచ్చే ఆర్‌ఎన్ఆర్ ప్యాకేజీ మంజూరు అయ్యింది. త్వరలోనే ఆ వివరాలను గౌరవ సభ్యులందరికి అందించడం జరుగుతుంది.

## విజయనగరం జిల్లాలో త్రాగునీటి సమస్య

ప్రశ్న నం. 116 (2418)

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు (విజయనగరం);

గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) విజయనగరం జిల్లాలోని ప్రజలు తీవ్ర మంచినీటి సమస్యతో బాధపడుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) పార్వతీపురం డివిజన్‌లో గ్రామీణ నీటి సరఫరా పథకాన్ని అమలుపర్చడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) జిల్లాలోని మండలాలవారీ వివరాలు, ఈ పథకం క్రింద ఖర్చు చేసిన నిధుల మొత్తం ఎంత?

గౌరవ గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పి. విశ్వరూప్) :

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) వివరాలు జతపరచడమయింది. (అనుబంధము-1)

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు : అధ్యక్షా, విజయనగరం జిల్లాలో 34 మండలాలు ఉంటే 71 స్కీములు మంజూరు అయ్యాయి అన్నారు కాని వాటి ప్రోగ్రెస్ ఏ విధంగా ఉందనే వివరాలు ఇవ్వలేదు. తెర్లాం మండలంలో ట్యాంక్ కట్టి 15 సంవత్సరాలు అవుతోంది. 15 సంవత్సరాల నుండి ఇప్పటివరకు ట్యాంకు సోర్స్ కోసం ఎటువంటి చర్యలు గైకొనలేదు. 2003-04 వ సంవత్సరంలో ఈ ట్యాంకు కోసం రూ.1.16 కోట్లుగా అంచనా వ్యయం వేస్తే అది ఇప్పుడు రూ.5 కోట్లు అవుతుంది. అంచనా వ్యయం పెరుగుతోంది. 10 హాబిటేషన్ గ్రామాలకు కలిపి దీనిని ప్రతిపాదించడం జరిగింది. ఈ రోజు వరకు కూడా అక్కడ ట్యాంకర్లతో మంచినీరు సరఫరా చేస్తున్నా కూడా మంత్రిగారు లేదంటున్నారు. అక్కడున్న ప్రజానీకం తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు కాబట్టి దీని గురించి ఆలోచించాలని, తెర్లాం మండలంలోని 10 హాబిటేషన్ గ్రామాలకు కలిపి ప్రతిపాదించిన ట్యాంకును ఎప్పటిలోపు పూర్తిచేస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, విజయనగరం జిల్లాలో 2874 గ్రామాలుంటే వీటి జనాభా 19.30 లక్షలు. జిల్లాలో 591 పిడబ్ల్యుఎస్ స్కీములు, 13 సిపిడబ్ల్యుఎస్ స్కీములు అదేవిధంగా 13969 చేతిపంపుల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతోంది. తీవ్రంగా నీటి ఎద్దడి ఉన్న జిల్లాల జాబితాలో విజయనగరం జిల్లా లేదు. గత వేసవిలో కూడా విజయనగరం జిల్లాలో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయలేదు. పైన పేర్కొన్న 591 పిడబ్ల్యుఎస్ స్కీములు కాకుండా మరో 410 పిడబ్ల్యుఎస్ స్కీములు రూ.17.08కోట్లతో అంచనాలతో జిల్లాలో

పనులు జరుగుతున్నాయి. పనులు పురోగతిలో ఉన్నాయి. అవేకాక 8 సిపిడబ్ల్యుఎస్ స్కీములు రూ.118.50 కోట్ల అంచనా వ్యయంతో పనులు పురోగతిలో ఉన్నాయి. వీటిద్వారా దాదాపు 435 గ్రామాలకు మంచినీరు ఇవ్వగలం. ఈ పనులు చాలా శరవేగంగా జరుగుతున్నాయి. వీటన్నింటిని మార్చి, 2010 వ సంవత్సరం లోపు పూర్తి చేయగలం. అదే విధంగా జిల్లాలోని గ్రామాలలో జరుగుతున్న మంచినీటి సరఫరా విషయానికి వస్తే , మొత్తం గ్రామాలు 2874 ఉంటే, వాటిలో పూర్తిగా కవరైన హామ్‌లెట్స్ 1772. కొంత మాత్రమే కవరైన గ్రామాలు 967. అసలు కవర్ కాని గ్రామాలు 17. ఎన్ఎస్ఎస్ గ్రామాలకు 118. ఈ 118 ఎన్ఎస్ఎస్ గ్రామాలకు గాను 63 గ్రామాలకు పథకాలు మంజూరయ్యాయి. ఇవి మార్చి, 2010 వరకు పూర్తి అవుతాయి. మిగిలిన 55 గ్రామాలకు పథకాలను చేపట్టడానికి ప్రతిపాదనలు కూడా తయారు చేశాం. వీటిని వచ్చే రెండు సంవత్సరాలలో చేపడతాం. 27 పీడబ్ల్యుఎస్ స్కీములకు రూ. 6.48 కోట్లు, 28 గ్రామాలకు 2 సీపీడబ్ల్యుఎస్ స్కీములకు రూ.14.70 కోట్లు కేటాయించడం ద్వారా మొత్తం స్కీములను కూడా పూర్తి చేస్తాం. అదేవిధంగా 17 అసలు కవర్ కాని గ్రామాలున్నాయి. వాటిలో పథకాలు చేపట్టడానికి రూ.1.70 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేశాం. వీటిని ఒక సంవత్సరం లోపు పూర్తి చేస్తాం.

పార్వతీపురం డివిజన్ విషయానికి వస్తే, పార్వతీపురం డివిజన్‌లో ఉన్న 16 మండలాల్లో 1741 గ్రామాలున్నాయి. ఇక్కడ మొత్తం జనాభా 2.10 లక్షలు. దీనిలో 8 ట్రైబల్, 8 నాన్-ట్రైబల్ మండలాలున్నాయి. ఈ డివిజన్‌లో 255 మంచినీటి పథకాలు 6 సిపిడబ్ల్యుఎస్ పథకాల ద్వారా 6600 చేతిపంపుల ద్వారా మంచినీటిని సరఫరా చేయడం జరుగుతోంది. ఈ డివిజన్‌లోని గ్రామాలలో తీవ్రమైన నీటి ఎద్దడి లేదు కాబట్టి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరగడం లేదు. 333 గ్రామాలలో రూ.11.04 కోట్లతో పిడబ్ల్యుఎస్ స్కీముల పనులు పురోగతిలో ఉన్నాయి. వీటిని మార్చి, 2010 లోపు పూర్తిచేస్తాం. అదే విధంగా ఒక సీపీడబ్ల్యుఎస్ పథకం ద్వారా రూ.3.50 కోట్లతో 13 గ్రామాలకు నీటిని సరఫరా చేయడానికి సీతానగరం స్కీమ్ కోసం ఇప్పటికే ప్రతిపాదనలు తయారు చేయడం జరిగింది. అదే విధంగా రెండు సీపీడబ్ల్యుఎస్ పథకాలను రూ.19.80 కోట్లతో 66 గ్రామాలకు మంచినీటిని సరఫరా చేయడానికి పరిశీలనలో ఉన్నాయి. సీపీడబ్ల్యుఎస్ సీతానగరం ఫేజ్- II కోసం రూ.7.20కోట్లతో 18 గ్రామాలకు మంచినీరు అందించడానికి ఇప్పటికే ప్రతిపాదనలున్నాయి. సీపీడబ్ల్యుఎస్ స్కీమ్ జముదాల కొరకు రూ.12.60 కోట్లతో 46 గ్రామాలకు మంచినీటిని అందించడానికి, ఈ డివిజన్‌లో ఉన్న 1741 గ్రామాలకు గాను మంచినీటి సరఫరా కోసం పూర్తిగా కవరైన గ్రామాలు 1026 గ్రామాలు, కొంత మేర మాత్రమే కవరైన గ్రామాలు 633, అసలు కవర్ కాని గ్రామాలు 11, ఎన్ఎస్ఎస్ గ్రామాలు 71 ఉన్నాయి. అదే విధంగా ట్రైబల్ మండలాల్లో కూడా పూర్తిగా కవరైన గ్రామాలు 831, కొంత మేర మాత్రమే కవరైన గ్రామాలు 455, అసలు కవర్ కాని గ్రామాలు 10, ఎన్ఎస్ఎస్ 33 గ్రామాలున్నాయి. పార్వతీపురం డివిజన్‌లో 71ఎన్ఎస్ఎస్ గ్రామాలుంటే 35 గ్రామాలలో పథకాలు మంజూరు చేయబడి పనులు నడుస్తున్నాయి. మిగిలిన 30 గ్రామాలకు రూ.3.93 కోట్లతో పీడబ్ల్యుఎస్ పథకాలు మంజూరు చేయబడ్డాయి. వీటిని ఒక సంవత్సరం లోపు పూర్తి చేస్తాం. అదేవిధంగా 6 గ్రామాలలో రూ. 7.02 కోట్లతో పీడ బ్ల్యుఎస్ స్కీములను మంజూరు చేయడానికి ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. అదే విధంగా మిగిలిన మండలాల వివరాలను జత చేసి గౌరవ సభ్యులకు మీ ద్వారా పంపిస్తాం.

MR. CHAIRMAN: (Addressing Sri Vasireddy Varada Rama Rao) There are six phases. I think that this should not have come as starred question. Since you have requested me I have posted it. The detailed note is placed on the Table of the House.

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు : అధ్యక్షా, నాకు కావలసిన సమాధానం దానిలో లేదు. తెర్లాం గ్రామంలో 15 సంవత్సరాల క్రిందట ట్యాంకు కట్టారు. 10 హాబిటేషన్స్‌కు కలిపి 2004 వ సంవత్సరంలో పంపించినటువంటి

ప్రతిపాదన పెండింగ్‌లో ఉంది. దీనికి నిధులు ఇస్తారా లేదా అనే సమాచారం లేదు. ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయడం లేదన్నారు కాని ఇది వాస్తవం కాదు. ఆ రెండు మండలాల్లో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయడం జరుగుతోంది. ఎం.ఆర్.ఓ ఆఫీసులో వివరాలుంటాయి కాబట్టి మంత్రిగారు చూచి తగిన చర్యతీసుకోవలసిందిగా కోరుచున్నాను.

మిస్టర్ చైర్మన్ : రామారావు గారూ, మీరు దీని గురించి జడ్‌పి సమావేశంలో అడగవలసింది.

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు : అధ్యక్షా, జడ్‌పి మీటింగ్‌లో అడిగితే ప్రభుత్వానికి శాంక్షన్ కోసం పంపించామని చెపుతున్నారు.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు తెర్లాం గురించి ముందుగానే ప్రశ్న అడిగినట్లయితే తప్పనిసరిగా సమాధానం పంపించేవాడిని. తెర్లాంకు సంబంధించి రూ.5 కోట్ల ప్రాజెక్ట్ పరిశీలనలో ఉంది. ఈ సంవత్సరం చివరిలోగా తెర్లాం మండలానికి మంచినీరు అందించడానికి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## విద్యా వాలంటీర్లకు వేతనాలు

ప్రశ్న నం. 117 (2498)

శ్రీ నారదాసు లక్ష్మణరావు (మెదక్, నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్) ;

గౌరవనీయులైన సెకండరీ విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ప్రభుత్వ పాఠశాలలు, స్థానిక సంస్థలలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు వారి అర్హతల ప్రకారం జీతాలను చెల్లించడానికి ఉత్తరువులను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్ల విషయంలో ఉత్తరువులను జారీ చేయని విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, వివక్షతకు గల కారణాలు, ఈ విషయంలో తీసుకొంటున్న చర్య ఏమిటి?

సెకండరీ విద్య శాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు)

అ) అవునండీ

ఆ) సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు నెలకు రూ.1500 ల మొత్తాన్ని గౌరవ వేతనంగా చెల్లించడమవుతున్నది.

ఇ) రెగ్యులరు పాఠశాలల్లో నియుక్తులైన విద్యా వాలంటీర్లు పాఠశాల పనివేళల్లో అంటే ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3.30 గంటల వరకు పనిచేయవలసి ఉంటుంది. కాగా సంక్షేమ హాస్టళ్ల లోని విద్యా వాలంటీర్లు వీలునుబట్టి పాఠశాలల పనివేళలకు ముందు గాని, లేదా పనివేళలు ముగిసిన తరువాత గాని 2 నుంచి 3 గంటలు పనిచేయవలసి ఉంటుంది. అందువల్ల, సంక్షేమ హాస్టళ్లలో

పనిచేస్తున్న విద్యా వాలంటీర్ల విషయంలో నెలకు రూ.1500/ల మొత్తాన్ని గౌరవ వేతనంగా నిర్ణయంచడమయింది.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలోని పాఠశాలల్లో రెగ్యులర్ టీచర్లు లేనటువంటి నేపథ్యంలో 52 వేల మంది విద్యా వాలంటీర్లు పనిచేస్తున్నారు. ఈ సంవత్సరం మరల వారిని కొనసాగించే అవకాశం ఉందా లేదా? రెండవది, భవిష్యత్‌లో వచ్చే డిఎస్సీలో అయినా ఈ విధంగా పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు ఏజ్ రిలాక్సేషన్ లేక మార్కులలో వేయిటేజ్ ఇచ్చే అవకాశం ఉంటుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి విద్యావాలంటీర్లకు వారి వారి అర్హతలకు అనుగుణంగా రెమ్యునరేషన్ ఇస్తున్నాం కాని, హాస్టళ్లలో పనిచేసే వారికి కేవలం వారు పనిచేసే కాలానికి మాత్రమే రెమ్యునరేషన్ ఇస్తున్నాం. హాస్టళ్లల్లో పనిచేస్తున్నటువంటి విద్యా వాలంటీర్లకు విద్యా అర్హతల ప్రాతిపదిక మీద రెమ్యునరేషన్ చెల్లించే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందా? లేదా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్షణరావు (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి విద్యా వాలంటీర్లకు బి.ఈడీ అర్హత కలిగిన వారికి నెలకు రూ.3000 లు ఇవ్వడం, హైస్కూళ్లలో పనిచేస్తున్న అదే అర్హతలు కలిగిన వారికి రూ.2500లు మాత్రమే ఇవ్వడం అనేది వాస్తవమేనా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు : అధ్యక్షా, సుబ్బారెడ్డి గారు అడిగిన ప్రశ్నకు ఈ సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో 52,000 మంది టీచర్లను ఒక వారంలో రిక్రూట్ చేయబోతున్నాం. ఈ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ పూర్తయిన తరువాత దాదాపుగా టీచర్ల ఖాళీలన్నీ పూరించడం జరుగుతోంది. ఆ మేరకు వచ్చే విద్యా సంవత్సరంలో విద్యా వాలంటీర్ల సంఖ్యను తగ్గించడం జరుగుతోంది. ఎక్కడైతే టీచర్లు లేరో అక్కడే విద్యా వాలంటీర్లను తీసుకోవడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ధైర్యంగా ఒకేసారి 52 వేల మంది టీచర్లనుఈ ప్రభుత్వం రిక్రూట్ చేస్తున్నది. ఆ ఘనత డా. రాజశేఖర రెడ్డి గారికే దక్కుతోంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అందువల్ల సుబ్బారెడ్డి గారు గమనించవలసింది ఏమిటంటే, టీచర్లు ఎక్కడైతే లేరో అక్కడే విద్యా వాలంటీర్లను తీసుకోవడం జరుగుతుందనేది మీకు తెలియచేస్తున్నాను. అదే విధంగా సుధాకర రెడ్డి గారు చెప్పిన అంశాన్ని కూడా పరిశీలనలోకి తీసుకుంటాము. లక్ష్మణరావు గారు అడిగిన దానికి వారి వారి అర్హతల ఆధారంగా విద్యా వాలంటీర్లకు రెమ్యునరేషన్ ఇవ్వడం జరుగుతోంది.

ఉ.10.40

పదవతరగతి క్వాలిఫికేషన్ ఉంటే ఒక రకమైన శాలరీ, ఇంటర్మీడియట్ ఉంటే ఒక శాలరీ, గ్రాడ్యుయేషన్‌కి ఒకటి, బిఇడికి ఒక శాలరీ ఉంటుంది. ఇది గౌరవ వేతనం మాత్రమే రెగ్యులర్ శాలరీ కాదు. హాస్టళ్లలో పనిచేసే విద్యావాలంటీర్లకు, రెగ్యులర్ టీచర్లుగా చేసే విద్యావాలంటీర్లకు ఒకే శాలరీ ఇవ్వడం సాధ్యం కాదు. ఎందుకంటే

సర్వశిక్షా అభియాన్‌లో ఒక ప్రొవిజన్ ఉంది. రెమిడియల్ టీచర్ల శాలరీల ప్రొవిజన్ ద్వారా మనం పే చేస్తాం. ఇది గౌరవ వేతనం మాత్రమే. వారిచ్చిన సూచన పరిశీలించి, వారికి తగు న్యాయం చేస్తామని తమ ద్వారా తెలియచేస్తున్నాము.

శ్రీ నారదాసు లక్ష్మణరావు : అధ్యక్షా! హాస్టళ్లలో పనిచేస్తున్నటువంటి విద్యా వాలంటీర్లకు నెలకు రూ.1500లు చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తున్నామని చెబుతున్నారు. కానీ, 2007 సంవత్సరము నుండి ఇప్పటివరకు వారికి వేతనాలు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచిన విషయం వాస్తవమా కాదా? జీవో ఎంఎస్ నెం.86ను పాఠశాలలో పనిచేసే విద్యా వాలంటీర్ల కొరకు ఇష్యూ చేశారు. అదే విద్యార్హతలు కలిగిన సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు వర్తింపచెయ్యకపోవడం అనేది వారిపట్ల చూపిస్తున్న వివక్ష కాదా అని ప్రశ్నిస్తున్నాను. 2007 నుండి బకాయిలు చెల్లించకపోవడం కూడా వాస్తవమా కాదా అని మంత్రిగారిని తమ ద్వారా ప్రశ్నిస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య దినదినం పెరుగుతున్నది. ప్రభుత్వం వారు హాస్టల్‌కి ఒక విద్యావాలంటీర్‌ని ఇస్తున్నారు. ఆ సంఖ్యను పెంచే అవకాశమున్నదా అని అడుగుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, నారదాసు లక్ష్మణరావు అన్నట్లు సంక్షేమ హాస్టళ్లల్లో పనిచేసే విద్యావాలంటీర్లకు శాలరీలు పెండింగ్‌లో ఉన్నట్లు మాదగ్గర ఏమీ సమాచార లేదు. మా వద్ద ఉన్న సమాచారం ప్రకారం వాళ్లకు ఇప్పటివరకు ఏమీ డ్యూస్ లేవు. ఎవరికైనా పెండింగ్ ఉన్నాయని గౌరవ సభ్యులు మాకు సమాచారం ఇస్తే తప్పకుండా దానిమీద చర్యలు తీసుకుంటామని తెలియచేస్తునానను. అలాగే సభ్యులు శ్రీ చుక్కా రామయ్య మంచి సూచన చేశారు. గతంలోకంటే డా. వై.యస్.రాజశేఖరరెడ్డి గారు వచ్చిన తరువాత హాస్టళ్లల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటున్నది. వాళ్ల హాజరు ఎక్కువైంది. కాబట్టి అక్కడ విద్యావాలంటీర్ల సంఖ్య పెంచమని మంచి సూచన ఇచ్చారు. తప్పకుండా దానిని పరిశీలిస్తామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

<u>స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన తరువాత మద్యం అమ్మకాలు</u>

ప్రశ్న నెం . 118 (2478)

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి (గుంటూరు);

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తయిన రెండు రోజుల తర్వాత వరకు మద్యం వ్యాపారాన్ని నిలిపివేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

ఆ) లేనట్లయితే, ప్రభుత్వం సదరు విషయాన్ని పరిశీలిస్తుందా ?

ముఖ్యమంత్రి తరఫున రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):

అ) లేదండీ.

ఆ) లేదండీ.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా! ముందుగా మద్యపానం నిషేధించకపోవడం వల్ల కలహాలు, కొట్లాటలు ఎక్కువవుతున్నాయనేది గతంలో జరిగిన విషయం. దాన్ని దృష్టిలో ఉంచుకొని మంత్రిగారిని మేము కోరేదేమంటే కనీసం ఎలక్షన్ నోటిఫికేషన్ నుండి ఎలక్షన్ అయిన రెండు రోజులవరకు అయినా మద్యపాన నిషేధం చెయ్యమని కోరుతున్నాము. అలాగే అసెంబ్లీ ఎలక్షన్స్‌కు కూడా దీనిని వర్తింపచేసే ఆలోచన ఉన్నదా అని మంత్రిగారిని అడుగుతున్నాము.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అనేక ఎక్స్‌పీరియన్సులు ఉన్నాయి. ఎలక్షన్లవరకు కాదు అసలు మద్యపానం పూర్తిగా నిషేధిస్తే మంచిదే. దీంట్లో ఎవరికీ భిన్నాభిప్రాయాలు ఉండవు. చాలాసార్లు ఎక్స్‌పరిమెంట్లు చేసి మరిన్ని ప్రమాదాలు కొని తెచ్చుకున్న పరిస్థితి ఉన్నది. రాష్ట్రప్రభుత్వ స్ట్రాటజీ ఏమిటంటే స్లోగా ఎక్స్‌పెరిమెంట్ చేసి సుదీర్ఘకాలంలో దీన్ని తొలగించాలని అభిప్రాయమున్నది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : గతంలో చేసిన ప్రయత్నాలవల్ల తగ్గిందా పెరిగిందా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : డెఫినెట్‌గా తగ్గి ఉండకపోవచ్చు. ఇది ఈ రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే ఈ పరిస్థితి ఉండవచ్చు. ఒక అంశం తాలూకు ప్రభుత్వం యొక్క దృక్పథం గురించి చెబుతున్నాను. తగ్గిందా, పెరిగిందా అనేది ఎసెస్ చెయ్యలేము. ప్రజలచేత ఎక్కువగా తాగించడం ఏ ప్రభుత్వానికి సరదా కాదు. కానీ ఇప్పుడు సభ్యులు చెప్పిన సూచన మంచిదే. కానీ దానితో పరిష్కారమయ్యేది కాదు, సమాజంలో ఉన్న పరిస్థితిలు, ఎన్విరాన్‌మెంట్ వేరే రకంగా ఉంది. అందుకే కదా ఇన్నిసార్లు మనం వెనక్కు వెళ్లాము. అందుచేత దీనిని ప్రభుత్వం సీరియస్‌గానే పరిశీలిస్తున్నది. ఈ అంశంపై పర్టిక్యులర్ టైం అనే విషయమై ప్రభుత్వమేమీ ఒక నిర్ణయానికి రాలేదు. ఒక వేళ ఆ సందర్భంగనక వస్తే అందరి సలహాలను తీసుకుని చేద్దాము.

(అంతరాయం)

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : మద్యపాన నిషేధమనేది అమలు కాలేదనేది, అమలు చెయ్యలేమనేది, గత ప్రభుత్వం మద్యపాన నిషేధం విధించడం తరువాత ముఖ్యమంత్రిగారు దానిని ఎత్తివేయడం అనేది అందరికీ తెలిసినదే. దానిగురించి కాదు, నేను ప్రత్యేకించి ప్రతిపాదించేదేమంటే అసెంబ్లీ ఎన్నికలలో, మునిసిపల్ ఎన్నికలలో, పంచాయతీ ఎన్నికలలో గానీ గొడవలు జరగడం మనం చూస్తున్నాం . వాటి నివారణకోసం కనీసం ఆ పీరియడ్‌లో అయినా మనం మద్యపాన నిషేధం అమలు చేస్తే బాగుంటుందని మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ప్రశ్నలో మార్పు ఏమీ లేదు. ప్రస్తుతానికి ఆ విషయంలో అయితే ఏ విధమైన నిర్ణయం తీసుకోవడం జరగలేదు. చూద్దాం సందర్భం వచ్చినప్పుడు, అలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు సభ్యులు చేసిన సూచనలను పరిశీలిద్దాము.

## హైదరాబాదు - వరంగల్ రోడ్డు విస్తరణ

ప్రశ్న నెం. 119 (2703)

సర్వశ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు (అసెంబ్లి), ఆరికెల నర్సారెడ్డి (నిజమాబాదు), పోట్ల నాగేశ్వరరావు(ఖమ్మం);

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) హైదరాబాదు నుండి వరంగల్ వరకు ఉన్న రోడ్డును నాలుగు వరుసల రోడ్డుగా మార్చే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి; ఎప్పటిలోగా చర్య ప్రారంభించడమవుతుంది;

ఇ) జనగాం, వరంగల్‌ల మధ్య ఉన్న రోడ్డు బాగా పాడైపోయినందున ప్రజలకు అసౌకర్యం కలుగుతున్న విషయం కూడా వాస్తవమేనా ;

ఈ ) అయితే, మరమ్మత్తు పనులను ఎప్పటిలోగా చేపట్టడమవుతుంది?

రోడ్లు, భవనాల శాఖామంత్రి : ( శ్రీమతి గల్లా అరుణకుమారి)

అ) అవునండీ.

ఆ) (1) రూ. 2439.58 లక్షల వ్యయంతో 202 జాతీయ రహదారిపై (వరంగల్ పట్టణ భాగానికి) 124/0 కి.మీ. నుండి 130/0 కి.మీ. వరకు రోడ్డును 4 వరుసల రోడ్డుగా వెడల్పు చేయడానికి మంత్రిత్వ శాఖ మంజూరునిచ్చింది. ప్రీ–క్వాలిఫైడ్ బిడ్డర్లకు బిడ్‌లను జారీ,చేయడమవుతున్నది.

(2) ఎన్.హెచ్.ఏ.ఐ, బి.ఓ.టి. క్రింద రూ. 410 కోట్ల వ్యయంతో జాతీయ రహదారి – 202 పై 18/6కి.మీ (ఘట్‌కేసర్ సమీపంలో ) నుండి 54/0 కి.మీ. (రాయగిరి) వరకు గల రోడ్డును వెడల్పు చేయాలని ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును కేంద్రప్రభుత్వ ప్రణాళికా సంఘం, ప్రభుత్వ –ప్రయివేటు భాగస్వామ్య ఆమోద కమిటీ (ఐ.పి.పి.ఏ.సి.) ఆమోదించాల్సి ఉంది.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, హైదరాబాదు వరంగల్ హైవే 202 శాంక్షన్ అయి దాదాపు 5 సంవత్సరాలు అవుతున్నది. ఇప్పటికీ ఘటకేసర్ వరకు అయింది. అది చాలా ప్రాముఖ్యత గల రోడ్డు. ఖమ్మం నుండి హైదరాబాదు రావాలంటే వయా వరంగల్ నుండి వచ్చే పరిస్థితి ఉన్నది. ట్రాఫిక్ బాగా పెరిగింది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తి చేసేదేమంటే పెద్ద మొత్తంలో తీసుకున్నప్పుడు 40 కిలోమీటర్ల మేరకైనా తీసుకోవాలని కోరుతున్నాను. సి ప్రశ్నకు లేదని అన్నారు. జనగాం నుండి వరంగల్ వరకు రోడ్డు చాలా వరస్ట్‌గా ఉన్నది. ఏ మాత్రం మరమ్మత్తులు చెయ్యడం లేదు. వర్షం వస్తే చాలా ఇబ్బందులు ఉన్నాయి. వాటిని రెక్టిఫై చెయ్యవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 10.50

డా. పి. వి. రంగారావు (నామినేటెడ్) : అధ్యక్షా, 15 సంవత్సరముల క్రితం 1994వ సంవత్సరంలో హైదరాబాద్ నుంచి వరంగల్, ములుగు, నాగారం, వెంకటాపురం, ఈ నాలుగు లైన్ల రోడ్డును ఆ నాటి ప్రధానమంత్రి, ప్రణాళికా శాఖా మంత్రి ప్రణబ్ ముఖర్జీగారు, ఆర్థిక శాఖా మంత్రి డా. మన్మోహన్ సింగ్ ప్రత్యేక ఆసక్తితో శాంక్షన్ చేయడం జరిగింది. ఇది ఒక కలల ప్రాజెక్టు. 15 సంవత్సరాలు పూర్తి అయినా రోడ్డు ప్రారంభోత్సవం ఎప్పుడవుతుందో తెలియని పరిస్థితి. ఈ రోడ్డు నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఈ రోడ్డు పూర్తికావడానికి ఎన్ని దశాబ్దాలు పడుతుంది, కాల పరిమితి ఏమన్నా నిర్ణయం చేశారా, లేక ఇలాగే దశాబ్దాల తరబడి నడుస్తూ ఉంటుందా, దయచేసి స్పష్టమైన హామీ ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, 'సి' ప్రశ్నకు మంత్రిగారు జవాబు చెబుతూ, 'లేదండీ' అన్నారు. ఇంచుమించుగా మంత్రి శ్రీ పొన్నాల లక్ష్మయ్య రోజు ఆ దారి వెంట ప్రయాణం చేస్తున్నారు. వారికి కూడా ఈ రహదారి గురించి బాగా తెలుసు. నేను కూడా ఇంచుమించు రోజు ప్రయాణం చేస్తాను. జనగాం, వరంగల్ మధ్య ఉన్న రోడ్డును మినిష్టరుగారు ఒకసారి చూసి అయినా ఈ ప్రశ్నకు తగ్గట్లుగా జవాబు మార్చుకుంటారని అనుకుంటున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి :అధ్యక్షా, జనగాం – వరంగల్ వరకు గల రోడ్డులో bad stretchesను Flood Damage Improvements and Improvement Riding Quality Programme క్రింద రిపేర్ చేస్తున్నాము. ఈ పనులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. FDR పనులు అక్టోబర్ 2009 నాటికి పూర్తి అవుతాయి. IRQP పనులకు 111/0 కిలోమీటర్ల ఘన్‌పూర్ సమీపంనుండి 122/0 కిలోమీటర్లు పెద పెండ్యాల వరకూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులన్నీ అక్టోబర్, 2009 నాటికి పూర్తి అవుతాయి. NH 202పై 124/0 కిలోమీటర్ల నుండి 130/0 కిలోమీటర్ల వరకూ వరంగల్ పట్టణం సమీపాన నాలుగు లైన్ల రోడ్డుగా వెడల్పు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 24.39 కోట్ల రూపాయలను 02.03.2009వ తేదీన మంజూరు చేసింది. బిడ్డర్ల ప్రీ క్వాలిఫికేషన్ పూర్తి అయింది. 6గురు బిడ్డర్లు క్వాలిఫై అయ్యారు. ప్రీ క్వాలిఫైడ్ బిడ్డర్లకు బిడ్స్ ఇచ్చాము. ఇది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్నది. కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి, పనులు పూర్తి చేయడం జరుగుతుంది. మిగిలిన మరమ్మత్తు పనులు కూడా శాంక్షన్ అయినాయి, వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తాము. ఎప్పుడు చేస్తామూ, ఏ టైములో చేస్తాము అంటే బిడ్డర్లు రావాలి, డబ్బులు సమకూర్చుకోవాలి, కాంట్రాక్టర్స్ రావాలి. ప్రభుత్వం అన్ని రోడ్లు చేయడానికి సంసిద్ధంగా ఉంది. ఈ విషయమై ముందుకన్నా ఇప్పుడు ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టడం జరుగుతున్నది, త్వరలోనే అన్ని పనులను పూర్తి చేయడం జరుగుతుంది.

శ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, అన్ని రోడ్లు కూడా త్వరితగతిన పూర్తి అవుతున్నాయి, కానీ ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ వరంగల్ రోడ్డే ఇంత దుర్దశకు దాపురించింది కాబట్టి మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన పంపించాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, ఇప్పుడే అన్ని వివరాలు చెప్పాను. గౌరవ సభ్యులు విన్నారో, లేదో గానీ మీ ద్వారా సమాధానం పంపిస్తాను.

శ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, విన్నాము కానీ ఆ సమాధానం సరిపోవడం లేదు. ఇంతకుముందే రంగారావుగారు కూడా చెప్పారు, ఇప్పటికే చాలా సంవత్సరాలు అవుతోందని, అయినా కూడా ఇంకా పూర్తి కావడం లేదు. విజయవాడ రోడ్డు బాగా బిజీగా ఉండడం వలన, ఖమ్మం జిల్లా వాసులు కూడా ఈ దారివెంటే వస్తున్నారు.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, సభ్యులు చెప్పినట్లుగానే, అన్ని పనులూ కూడా తొందరలోనే పూర్తి చేస్తాము.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, జనగాం– వరంగల్ రోడ్డు గురించి కూడా చెప్పమనండి, మినిష్టరు గారు (శ్రీ పొన్నాల లక్ష్మయ్యను ఉద్దేశించి) కూడా ఇక్కడే ఉన్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ ప్రతిపాదనలు త్వరగా కేంద్ర ప్రభుత్వానికి పంపించి, త్వరలోనే నిధులు శాంక్షన్ అయ్యేనాటిలో ప్రయారిటీలో పెట్టమని చెప్పాము. మరమ్మత్తులు అత్యంత వేగంగా పూర్తి చేయమని చెప్పాము. ఇప్పటికే కొంత భాగం మొదలు పెట్టారు. అదే కాకుండా మిగతా భాగం కూడా త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా అధికారులకు ఆదేశం ఇచ్చాము.

Q.No. 120 (2957)

Mr. CHAIRMAN: Since the Member is absent, the question No. 120 (2957) is deemed to have been answered.

## అనంతపురం జిల్లాలో హైటెక్ బస్సులు

L.C.Q. No.120 (2957)

Smt. M. Lakshmi Devi (ASSEMBLY);

Will the Minister for Transport be pleased to state?

a) The number of Hi-Tech buses being operated by APSRTC in Ananthapur District.
b) The number of them being operated from Kalyandurg Depot to various places within the State and out of State; and
c) Whether there is any proposal to increase the Hi-Tech Buses in Kalyandurg Depot; if so, the details thereof?

MINISTER FOR TRANSPORT (SRI S. VIJAYARAMA RAJU):

a) The number of Hi-Tech Buses being operated by the APSRTC in Ananthapur is 126, sir.
b) Two Super Luxury (Hi-Tech) Buses are being operated by Kalyandurg Depot on the route Kalyandurg-Pavagada-BHEL (Hyderabad) – Inter-State Route
c) Yes sir. There is a proposal to add two Super Luxury (Hi-Tech) Buses at Kalyandurg Depot for operation on the route Kalyandurg-Vijayawada.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు

### పతేమైదాన క్లబ్‌లో సభ్యత్వ నమోదు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 120-ఎ (24-ఎ)

MR. CHAIRMAN: The short notice question No. 120-A (24-A) has been postponed at the request of the Member.

### క్రొత్త విశ్వవిద్యాలయాలకు భూమిని కేటాయించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 120-బి (23-కె)

సర్వశ్రీ బాలసుబ్రమణ్యం విటపు, దాచూరి రామిరెడ్డి, కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) ;

గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కొత్త విశ్వ విద్యాలయాలకు కేటాయించిన భూమి విస్తీర్ణం ఎంత;
ఆ) విశ్వవిద్యాలయాలకు కేటాయించిన భూమిని వారికి అప్పగించడమయిందా లేదా న్యాయ సమస్యల కారణంగా పెండింగ్‌లో ఉందా;
ఇ) ఈ విశ్వవిద్యాలయాల భవనాల నిర్మాణం కోసం విడుదల చేసిన మొత్తం ఎంత, ఖర్చు చేసిన మొత్తం ఎంత?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ డి. శ్రీధర్ బాబు) :

అ) మరియు ఆ) కొత్త విశ్వ విద్యాలయాలకు కేటాయించిన భూమి ఈ క్రింది విధంగా ఉంది. న్యాయ సంబంధిత కేసుల కారణంగా, కొన్ని విశ్వ విద్యాలయాల విషయంలో భూసేకరణ ప్రక్రియ జాప్యం అయింది. ఆ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | విశ్వ విద్యాలయం పేరు | కేటాయించిన భూమి | స్థితి |
|---|---|---|---|
| 1. | ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం | 173 ఎకరాలు | సేకరణలో ఉంది. |
| 2. | యోగివేమన విశ్వ విద్యాలయం | 559 ఎకరాలు | విశ్వ విద్యాలయ భూమి |
| 3. | తెలంగాణ విశ్వ విద్యాలయం | 575 ఎకరాలు | అప్పగించడమయింది |
| 4. | మహాత్మ గాంధి విశ్వ విద్యాలయం | 252 ఎకరాలు | అప్పగించడమయింది |
| 5. | డా.బి.ఆర్. అంబేద్కర్ విశ్వ విద్యాలయం | 150 ఎకరాలు | విశ్వ విద్యాలయ భూమి |
| 6. | కృష్ణా విశ్వ విద్యాలయం | 200 ఎకరాలు | భూ సేకరణలో ఉంది |

| | | | |
|---|---|---|---|
| 7. | పాలమూరు విశ్వ విద్యాలయం | 187 ఎకరాలు | విశ్వ విద్యాలయ భూమి |
| 8. | రాయలసీమ విశ్వ విద్యాలయం | 312.47 ఎకరాలు | విశ్వ విద్యాలయ భూమి |
| 9. | శాతవాహన విశ్వ విద్యాలయం | 214 ఎకరాలు | అప్పగించడమయింది |
| 10. | విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం | 140 ఎకరాలు | 62.84 ఎకరాలను అప్పగించడమయింది, మిగిలినది సేకరణలో ఉంది. |

ఇ) కొత్త విశ్వ విద్యాలయాలకు భవన నిర్మాణం కోసం నిర్దిష్టంగా ప్రభుత్వం గ్రాంట్లను విడుదల చేయలేదు. విడుదలయిన బ్లాక్ గ్రాంట్ల నుండి భవనాల కోసం విశ్వ విద్యాలయాలు కొంత ఖర్చు చేశాయి. ఆ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| విశ్వ విద్యాలయం | 2008-09లో బడ్జెటు కేటాయింపు | భవనం పై ఖర్చు చేసిన మొత్తం (రూ. లక్షలలో) |
|---|---|---|
| ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం | 1200 | --- |
| యోగి వేమన విశ్వ విద్యాలయం | 4200 | 1213.00 |
| తెలంగాణ విశ్వ విద్యాలయం | 1200 | 1004.46 |
| మహాత్మ గాంధి విశ్వ విద్యాలయం | 1000 | --- |
| డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వ విద్యాలయం | 250 | 8.50 |
| పాలమూరు విశ్వ విద్యాలయం | 250 | 110.00 |
| కృష్ణా విశ్వ విద్యాలయం | 250 | --- |
| విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం | 250 | 21.50 |
| రాయలసీమ విశ్వ విద్యాలయం | 250 | 167.84 |
| శాతవాహన విశ్వ విద్యాలయం | 250 | 6.61 |

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన లెక్కల ప్రకారం ఎలా చూసినా, అన్ని యూనివర్శిటీల కంటే అతి తక్కువగా 140 ఎకరాల భూమిని విక్రమ సింహపురి విశ్వ విద్యాలయానికి కేటాయించడం జరిగింది. అందులో కూడా అప్పగించింది 62.84 ఎకరాలు మాత్రమే. ఆ 62 ఎకరాలు కూడా ఆ విశ్వవిద్యాలయం చేతులలోకి రాలేదు. వివిధ రకాలైన ఆక్రమణలు ఉన్నందువలన మేము దీనిని స్వాధీనం చేసుకోలేకపోతున్నామని, విశ్వ విద్యాలయం వారు చెపుతున్నారు. మా విశ్వ విద్యాలయానికి తిక్కన పేరు పెట్టమని చెపితే, విక్రమ సింహపురి అని పేరు పెట్టారు. విక్రమ సింహపురి అని పేరు పెట్టినందుకయినా మాకు న్యాయం జరుగుతుందంటే, ఏమీ న్యాయం జరగలేదు. అందువలన ఇచ్చినటువంటి డబ్బు కూడా బిల్డింగ్ కట్టుకోవడానికి వీలులేక తటపటాయిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాము. మాకు కేటాయించిన డబ్బు కూడా సుమారు రూ.21.50 కోట్ల రూపాయలు. భూమి సేకరణ జరగనందువలన ఈ డబ్బును ఉపయోగించుకోలేని పరిస్థితిలో ఉన్నామని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, మచిలీపట్టణంలో పెట్టినటువంటి కృష్ణా విశ్వవిద్యాలయానికి సంబంధించి 200 ఎకరాలు భూ సేకరణ జరుగుతుందని మంత్రిగారు సమాధానం చెప్పారు. కానీ ఆ భూసేకరణ విషయమై అనేక సమస్యలనెదుర్కొంటున్న మాట వాస్తవమేనా అని, మీ ద్వారామంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ. 11.00

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : అధ్యక్షా, మా ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుభవంతో కొత్త యూనివర్శిటీలకు సంబంధించి ఒక విషయాన్ని చెప్పదలుచుకున్నాను. మీరు యూనివర్శిటీలకు భూములు కేటాయిస్తున్నారు. కానీ ఆ భూములు దురాక్రమణకు గురవుతున్నాయి. ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించి చాలా భూములు దురాక్రమణకు గురయ్యాయి. అందువల్ల మీరు కొత్త విశ్వవిద్యాలయాలకు భూములు కేటాయించేటప్పుడు ఈ దురాక్రమణ జరగకుండా వుండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలేమైనా తీసుకుంటుందా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొమ్మిడి నారాయణరావు (అసెంబ్లి) : అధ్యక్షా, ఒక యూనివర్శిటీకి 170 ఎకరాలు, మరొక యూనివర్శిటీకి 500 ఎకరాల భూమిని కేటాయించాలని నిర్ణయించారు కదా, అసలు ఒక యూనివర్శిటీకి ఇన్ని ఎకరాలుండాలని ఏదైనా ఒక ప్రాతిపదిక గానీ నియమావళి గానీ ఏమైనా వుందా తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయానికి 252 ఎకరాలు, పాలమూరు విశ్వవిద్యాలయానికి 187 ఎకరాలు కేటాయించారు . ఇది కేవలం భూమి దొరకకనా లేక డబ్బు ఇవ్వలేకనా? ఎందుకు ఎక్కువ కేటాయించలేదని అడుగుతున్నాను. అదే విధంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించారు. కానీ ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. ఇది కూడా ఒకసారి చూడండి. విద్యాశాఖ వారు తొందరగా దీనిపై చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో – కృష్ణా జిల్లాలో ఏర్పాటు చేసిన కృష్ణా విశ్వవిద్యాలయానికి రెండు వందల ఎకరాల భూమి సేకరణ దశలో వుందని చెప్పారు. కృష్ణా జిల్లా విద్యా విషయంగా చాలా అభివృద్ధి చెందింది. మిగతా జిల్లాలలో వున్న విశ్వవిద్యాలయాలతో చూసుకుంటే కృష్ణా విశ్వవిద్యాలయానికి చాలా తక్కువగా భూమి కేటాయించారు. అక్కడ మచిలీపట్నం పోర్టు కూడా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోంది. అందుకే ముందుగానే ఇంకా ఎక్కువ భూమి సేకరించి ఉంచితే భవిష్యత్తులో డెవలప్ చేసుకోవడానికి అవకాశం వుంటుంది.

మిగతా విశ్వవిద్యాలయాలకు సంబంధించి భూసేకరణ అయిపోయింది. నిధులు కేటాయించారు, బిల్డింగులు కూడా కడుతున్నారు. మరీ ప్రత్యేకంగా చూస్తే, కడప జిల్లాలో గల యోగి వేమన విశ్వవిద్యాలయానికి 4200 ఎకరాలు కేటాయించారు, రూ. 1213 కోట్లు ఖర్చు కూడా చేశారు . మా కృష్ణా జిల్లా మీద కూడా కనికరం చూపించి, ఆ కృష్ణా విశ్వవిద్యాలయం పనులు స్పీడప్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లి) : అధ్యక్షా, ఆదికవి నన్నయ యూనివర్శిటీకి 173 ఎకరాలు రాజమండ్రిలో కేటాయించామని చెప్పారు. కానీ అది ఇంతవరకు బాలారిష్టాలు దాటలేకపోతోంది. ఈ విశ్వవిద్యాలయాన్ని మరొక చోటికి తరలిస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఆదికవి నన్నయ మహాభారతాన్ని రాజమండ్రిలోనే తెనుగించారు కనుక ఆ యూనివర్శిటీ రాజమండ్రిలోనే వుంచే ఏర్పాటు చేయండి. అదే విధంగా త్వరితగతిన భూసేకరణ చేసి, ఆ విశ్వవిద్యాలయానికి పరిపూర్ణమైన వసతులు కల్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి కేటాయించిన 140 ఎకరాలలో ఇప్పటికే 62.84 ఎకరాలను సేకరించి అప్పగించడమైంది. మిగిలినది వివిధ కారణాల వల్ల కొద్దిగా ఆలస్యం అవుతోంది. ఎందుకంటే భూసేకరణ విషయంలో ఎటువంటి సమస్యలు వుంటాయో మీకందరికీ తెలుసు . వాటిని అధిగమించడానికి మేము పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తున్నాం . గౌరవ సభ్యులు సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ, ఈ విక్రమ సింహపురి విశ్వవిద్యాలంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండని అడగడం జరిగింది. విశ్వవిద్యాలయాలకు సంబంధించి భూసేకరణ విషయంలో కనీసం వంద ఎకరాలు, దాంతోపాటు ఎక్కడైతే భూసేకరణకు ఇబ్బంది లేదో, ఎక్కడైతే ఈజీగా వుందో అక్కడ ఆవశ్యకతను బట్టి వీలైనంత ఎక్కువ మొత్తంలో భూసేకరణ చేయడం జరుగుతోంది. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, కేవలం వంద ఎకరాలకు మాత్రమే పరిమితం గాకుండా రాబోయే కాలంలో విశ్వవిద్యాలయాలకు సంబంధించి ఫ్యాకల్టీ పెట్టడం, అక్కడ వివిధ డైరెక్టరేట్స్‌ను పెంచాలన్నా, ఇంకేదైనా విశ్వవిద్యాలయానికి సంబంధించిన యాక్టివిటీ చేపట్టాలన్నా, ఇంకొక 50 సంవత్సరాలకో, వంద సంవత్సరాలకో ఇంకా ఎక్స్‌టెన్షన్ కార్యక్రమాలు చేయాలన్నా అప్పుడు భూసేకరణకు ఇబ్బంది కలుగుతుంది గనుక ఇప్పుడే ఎంతవరకు వీలుంటే అంతవరకు భూసేకరణ చేయాలని నిర్ణయించాం . ఆన్ యావరేజ్ ప్రతి యూనివర్శిటీకి 50 ఎకరాలు, 20 ఎకరాలు, 30 ఎకరాలు వుండాలని నిర్ణయం చేయలేదు. విశ్వవిద్యాలయానికి సంబంధించి అకాడమిక్‌గాగానీ, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ గాని , లైబ్రరీ, హాస్టల్స్ నిర్మాణం గానీ, state of art technologies ద్వారా ఆడిటోరియమ్స్, అదేవిధంగా play fields గానీ, రాబోయే కాలంలో తీసుకోవలసిన అనేక కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని కనీసం వంద ఎకరాలు వుండాలనే ఆలోచన చేశాం . వంద ఎకరాలకు మించి ఎక్కడైతే ఇబ్బంది లేదో అక్కడ ఎక్కువ మొత్తంలో భూసేకరణ చేపట్టాం . పెద్దలు లక్ష్మణ్ రావుగారు మాట్లాడుతూ, కృష్ణా యూనివర్శిటీకి సంబంధించి అనేక సమస్యలున్నాయని చెప్పారు. అలాగే రాజేంద్రప్రసాద్‌గారు కూడా చెప్పారు. భూసేకరణ విషయం ఎంత జటిలమైందో గౌరవ సభ్యులందరికీ తెలుసు . అరఎకరం, ఎకరం వున్న చిన్న రైతులకు కు సంబంధించి కూడా వారి ఇబ్బందులను అధిగమించడానికి, వారి న్యాయపరమైన సమస్యలను పరిష్కారం చేయడానికి, అన్ని రకాల ఇబ్బందులను అధిగమించే ప్రయత్నంలో వున్నాం. తొందరలోనే పూర్తి స్థాయిలో భూసేకరణ కార్యక్రమం కంప్లీట్ చేయడం జరుగుతుంది. ఈరోజు కృష్ణా యూనివర్శిటీకి సంబంధించి కమిటినీ ఏర్పాటు చేసి రెండు వందల ఎకరాలను ఐడెంటిఫై చేయడం జరిగింది. ఈ విశ్వవిద్యాలయానికి సంబంధించి జాతీయ కాలేజీకి చెందిన 35ఎకరాలు ప్లస్ ఎండోమెంట్స్ డిపార్టుమెంటుకు చెందిన మరో 40 ఎకరాల భూమి విషయంపై వారితో సంప్రదిస్తున్నాం . ఆ ల్యాండును సేకరించే కార్యక్రమంలో వున్నాం . గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారు మాట్లాడుతూ, అనేక సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం భూములు దురాక్రమణకు గురవుతున్నాయి, ఆవిధంగా కొత్త యూనివర్శిటీల విషయంలో జరగకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని సూచన చేశారు. తప్పకుండా ఆ విషయంపై దృష్టి సారించి ఈ కొత్త యూనివర్శిటీల భూములు దురాక్రమణకు గురిగాకుండా చర్యలు తీసుకుంటాం ఉదాహరణకు చెబుతున్నాను – హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ(యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాదు) కి సంబంధించి

అప్పుడున్న వైస్ ఛాన్స్‌లర్ గురుబాక్ సింగ్ ఒక కార్యక్రమం చేపట్టారు. ఆ యూనివర్శిటీకి ఆయన రెండు వేల ఎకరాల భూమిని సేకరించి, ఆ రెండు వేల ఎకరాలకు కాంపౌండ్ వాల్ కట్టించారు. అప్పుడు అందరూ అనుకున్నారట, ఏందయ్యా ఇంత పెద్ద స్థలానికి కాంపౌండ్ వాల్ కట్టిస్తున్నారు ఈ వైస్ ఛాన్స్‌లర్‌గారు, దానికి బదులు మంచి అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లేదా అధునాతన టెక్నాలజీని ఉపయోగించుకుని ఏదైనా చెయ్యవచ్చుకదా అని వాళ్లంతా ఆలోచన చేశారట . కానీ నేడు అది పూర్తి స్థాయిలో రక్షణ ప్రాంతంలో వుంది. భవిష్యత్తు అవసరాలకు ఇబ్బంది లేకుండా వాళ్లు ఆనాడు పెద్ద ఎత్తున భూసేకరణ కార్యక్రమం చేపట్టారు. కాబట్టి ఈ కొత్త యూనివర్శిటీలకు సంబంధించి కూడా బౌండరీస్ ఏర్పాటుచేసి కాంపౌండ్ వాల్‌ను ఖచ్చితంగా నిర్మాణం చేసేలా ప్రతి యూనివర్శిటీ పరంగా నిర్ణయం తీసుకుంటాం . అదే విధంగా పెద్దలు బొమ్మిడి నారాయణరావుగారు, రామయ్యగారు మాట్లాడుతూ, భూసేకరణ విషయంలో పర్టిక్యులర్‌గా పేరామీటర్స్ ఏమైనా పెట్టారా అని అడిగారు. పేరామీటర్స్ ఏమీ లేవు. ఈరోజు ఎంతవరకు వీలు, సంకల్పం వుంటే అంతవరకు భూసేకరణ చేసి యూనివర్శిటీ ల్యాండ్ బ్యాంక్ క్రింద పెట్టాలని ఆలోచన చేస్తున్నాం .

గౌరవ సభ్యులు దుర్గేష్ ప్రసాద్ గారు మాట్లాడుతూ, ఆదికవి నన్నయ యూనివర్శిటీ గురించి అడిగారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విషయంలో 160 ఎకరాలు అక్విజిషన్‌కు పెట్టాం . కానీ న్యాయపరమైన ఇబ్బందులు వున్నాయి. ఆ న్యాయపరమైన ఇబ్బందులను కూడా conciliation process ద్వారా పరిష్కారం చేయాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అనేకమార్లు పిలిచి మాట్లాడడం జరిగింది. ఇండివిడ్యువల్స్ ఎవరైతే తమ ల్యాండ్ పోతోందని బాధ పడుతున్నారో వారిని కూడా పిలిచి మాట్లాడే కార్యక్రమం చేస్తున్నాం. అతి త్వరలో సమస్య పరిష్కారమయ్యేలా కార్యక్రమం చేస్తున్నాం. రాజమండ్రిలోనే ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఉంటుంది, ఎందుకంటే దానికి ల్యాండ్ కూడా ఫైనలైజ్ చేస్తున్నాం. పూర్తి స్థాయిలో legal tangle ను కూడా solve చేద్దామనుకుంటున్నాం. ఆ యూనివర్శిటీ ఎక్కడికీ షిఫ్ట్ కాదు. రాజమండ్రిలోనే ఉండడం ఖాయమని మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the question hour is over. The Paper to be laid on the Table of the House is deemed to have been laid on the Table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy of the Report and Accounts of the Andhra Pradesh State Minorities Finance Corporation Limited for the year 2006, as required under Section 619-A (3) of the Companies Act, 1956, along with reasons for delay.

MR. CHAIRMAN: After the tea break, I will take up the short discussion on drought situation in the state. Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.08 a.m., for fifteen minutes)

ఉ.11.40

(సభ తేనీటి విరామానంతరం తిరిగి గం.11.41 ని.కు ప్రారంభమయింది. ఆధ్యక్ష స్థానంలో గౌ.ఛైర్మన్ ఉన్నారు)

సభాకార్యక్రమము

గౌరవ సభ్యుల పలుచని హాజరు గురించి

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : అధ్యక్షా కరువు కాంగ్రెసు పార్టీ సభ్యులకు వచ్చింది. కాంగ్రెసు సభ్యులకు కరువు. కాంగ్రెసు పార్టీ సభ్యులకు కరువు ఏర్పడింది. వారు కనపడడం లేదు.

శ్రీ జి. తిప్పే స్వామిః కరువు లేదు. బ్రహ్మాండంగా వర్షం వచ్చింది. ఇన్ని రోజు మిమ్ములను చూసి భయపడింది.

MR.CHAIRMAN: Now, we are going for special mention.

ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్షా, దాదాపు తొమ్మిది నెలల క్రితం గౌరవ ముఖ్యమంత్రిగారు అంగీకరించిన డిమాండ్సు మీద ఎయిడెడ్ పాఠశాలకు సంబంధించిన వారు 30 వేల మంది ఈ రోజు హైదరాబాదులో ప్రదర్శన చేస్తున్నారు. 9 నెలల క్రితం ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశాలను ఉత్తర్వు రూపంలో విడుదల చేయలేదని దానికి సంబంధించిన అన్ఎయిడెడ్ సర్వీస్ 37 యాక్ట్, మెడికల్ రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం వారికి సంబంధించిన జీతభత్యాలు విడుదల, మెటర్నిటీ లీవ్, కారుణ్య నియామకాలకు సంబంధించి ఉత్తర్వులు విడుదల చేయాలని ప్రొటెస్ట్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన మంత్రిగారు లేరనుకుంటాను. దయచేసి ఎవరైనా నోట్ చేసుకుంటే బాగుంటుంది. విద్యా శాఖకు సంబంధించిన మంత్రులు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి ఉత్తర్వులు ఇప్పించాలని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, హైదరాబాదులో భారీ వర్షాల వల్ల చాలా లోతట్టు ప్రాంతాలు మునిగి పోయాయి. అపార్ట్‌మెంట్సులోకి కూడా నీళ్లు వచ్చాయి. గతంలో చాలా సందర్భాలలో చెప్పాము. దీనికి శాశ్వత పరిష్కారం వెతకాలి. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ముంబాయి నగరానికి వర్షపు నీటిని తొలగించే వ్యవస్థ స్టార్మ్ వాటర్ డ్రెయిన్ సిస్టమ్‌కు రూ.1200 కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. అదే విధంగా హైదరాబాదు నగరానికి కూడా శాశ్వతమైన పరిష్కారం చేయాలని, ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాను. ఈ నీటి ప్రవాహంలో మునిగిపోయిన ప్రాంతాలలో ఉండే వారికి సహాయకచర్యలు సరిగా అందడం లేదని, అధికారులు సరిగా స్పందించడం లేదని టి.వి. ఛానల్సులో వచ్చింది. దాని మీద తగు చర్యలు తీసుకోవాలి. అంటురోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి. నగరంలో ఈ రోజు ప్రయివేటు స్కూల్సు అన్నింటికి సెలవు ప్రకటించారు. దీన్ని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ద్వారా హైదరాబాదు నగరానికి అసిస్ట్ చేస్తుంది. శశిధర్ రెడ్డిగారు శాసనసభ్యులు దానిలో ఉన్నారు. పట్టణాభివృద్ధి శాఖామాత్యులు హైదరాబాదు శివారు ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీనికి శాశ్వత ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః సీతారాములుగారూ స్పెషల్ మెన్షన్, అడ్జర్న్‌మెంట్ మోషన్ అన్నిటికీ ఆయనే. ఆయన ఒక్కడే కదా. అన్ని రోల్సు ఆయనవే.

శ్రీ చేరుపల్లి సీతారాములుః మా పార్టీ ప్రతినిధిగా నేను ఉన్నాను. కాబట్టి నాబాధ్యత నిర్వహిస్తున్నాను. మీ సహకారం ఉంటే న్యాయం చేస్తాను.

మిస్టర్ ఛైర్మన్ః వారి ఫైట్‌కు నా సహకారం . ఎంత కరెక్ట్‌గా అంటున్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, ఈ రోజు మలేరియా జ్వరాలతో గిరిజన జిల్లాల్లోని వారు చాలా తీవ్రమైన ఆందోళనతో ఉన్నారు. దాదాపు 15 రోజులలోనే పదిమంది చనిపోవడం జరిగింది. చాలామందికి విషజ్వరాలు వచ్చి గిరిజన ప్రాంతాల్లో ఆందోళన కరమైన పరిస్థితి ఉంది. ప్రభుత్వం కదిలినట్టు ప్రకటన చేయలేదు. తగిన న్యాయం జరగడం లేదు. ప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా సకాలంలో ఇవ్వడం లేదని పత్రికలలో కదనాలు వస్తున్నాయి. ఈ సంవత్సరం దోమల నివారణకు రూ.22 లక్షలు ఇవ్వవలసి ఉంటే రూ.1.70 లక్షలు మాత్రమే ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి గిరిజన ప్రాంతాల్లో మలేరియా రోగాలు వస్తాయని, ఆ సీజన్ అని తెలుసు. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయి. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే లాభం లేదు. అందుకని తగిన విధంగా ప్రభుత్వం స్పందించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

MR.CHAIRMAN: Now, we are going for short discussion on drought.

<u>సభా కార్యక్రమము</u>

<u>లఘుచర్చలలోని వివిధ విషయములపై చర్చ పూర్తి చేయుట గురించి</u>

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, బిఎసి ప్రకారం షార్ట్ డిస్కషన్‌లో చాలా సబ్జెక్ట్స్ తీసుకున్నాము. వాటి టైమింగ్స్‌ప్రకారం చేయలేకపోతున్నాము. మీరు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. మేము గమనిస్తున్నాము.

MR.CHAIRMAN: Today I am very happy. All the Members have cooperated with me. So we have completed all questions in time. లేకుండా ఎలా? మీ పని నడవదు, నా పని నడవదు.

శ్రీ దాడి వీరభద్రరావుః నిన్న మీరు మూడున్నర గంటల వరకు ఉన్నారు. ఏకధాటిగా భోజనం చేయకుండా కూర్చుని ఉన్నారు. సీటు వదలకుండా కూర్చున్నారు. మీరు చాలా స్ట్రెయిన్ తీసుకోవడం జరిగింది.

MR.CHAIRMAN: Our friend is not in the seat.

శ్రీ దాడి వీరభద్రరావుః వారికి ఆరోగ్యం బాగాలేదు. మీరు మొండిగా ఉంటారు. కాని మేము మొండిగా ఉండలేము. ఈ వారం ఈ రోజు, రేపు రెండు రోజులున్నాయి. ఇవి కాక ఇంకా ఐదు రోజులున్నాయి. సబ్జెక్ట్స్

చాలా ఎక్కువగా ఉన్నాయి. అన్నీ పోస్టు అవడానికి అవకాశం లేదు. ఏరకంగా టైమ్ ఫిక్స్ చేస్తారో ఆ ప్రకారం డిస్ట్రిబ్యూట్ చేసుకోవాలి.

మిస్టర్ ఛైర్మన్ : అందుకోసం 3 సబ్జక్ట్స్ మిగులుతాయి. షార్ట్ డిస్కషన్‌లో షార్ట్‌గా ఉన్న వాటిని ఒకటే రోజు రెండు సబ్జక్ట్స్ తీసుకుంటాము. So that I am connecting with relevant subjects. I direct the Office to frame the agenda so that we can complete all the thirteen subjects in ten days.

శ్రీ దాడి వీరభద్రరావు: ఈ కరువు ఈ రోజు మరియు రేపు కూడా కొనసాగిస్తారా? ఒక టైమ్ అనుకుంటే బాగుంటుంది.

MR.CHAIRMAN: According to the list and time there are sixteen Members who should take part in the discussion in 90 minutes.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మీరు డైరక్షన్ ఇస్తే దాని ప్రకారం టైం తగ్గించుకొని, దాని ప్రకారం విష యాన్ని ఎడ్జెస్ట్ చేసుకుంటాం. ఎక్కువ నంబర్లను పెంచుకోవడం బాగుండదు. మరొక సబ్జెక్ట్ మీద డిస్కస్ చేయడా నికి అవకాశం ఉంటుంది.

MR.CHAIRMAN: I will allow 5 minutes. We have to discuss the subject of Members duties and responsibilities also. Today one or two Members can take part in the discussion and rest will take part in the discussion on any other suitable date and complete the discussion.

ఉ. 11.50

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, కౌన్సిల్ మెంబర్స్‌కు సంబంధించి ప్రివిలేజ్‌స్ ఇష్యూ మీద ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు టేకప్ చేస్తామన్నారు.

MR. CHAIRMAN : Some Members can take part in the discussion. You are able to complete discuss on the drought. The left over time can be given to the Members on their duties and responsibilities. Otherwise, the continuation will take up on Monday.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, కరవు మీద మంత్రిగారు రిప్లయ్ ఇచ్చినా, ఇవ్వకపోయినా, కనీసం చర్చ ఈరోజే పూర్తయ్యేలా చూడండి.

MR. CHAIRMAN: I can assure you that the debate will be completed on the drought. Now, discussion on the drought.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, ఈ రోజు కరవు మీద .....

## అనధికార తీర్మానాలు

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, అనధికార తీర్మానం మూవ్ చేయాలి.

MR. CHAIRMAN: Mr.Seetha Ramulu you have already introduced the first Non-Official Resolution and the discussion did not take place. Mr.Puvvada Nageswara Rao introduce the second Non Official Resolution.

SRI PUVVADA NAGESWARA RAO: Chairman Sir, I beg to move:

"This House recommends to regularize services of workers working on contract basis in all Public Sector Units, Teachers and Staff in the State."

MR. CHAIRMAN: Non-Official Resolution moved.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ రెండు అనధికార తీర్మానాల్లో సీతారాములుగారు ఇచ్చిన తీర్మానం ఏమిటంటే, ఉచితంగా విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలంటూ ఇచ్చారు. ఈ తీర్మానంపై ఎటువంటి చర్చ లేకుండా సభ ఆమోదిస్తే బాగుంటుందని తమరికి సూచిస్తున్నాను. దానికి మంత్రిగారు ముందుకు వస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : కరవు మీద మంత్రిగారు రిప్లయ్ ఇచ్చేటప్పుడు, reply will also come on this subject.

## లఘుచర్చ

## రాష్ట్రంలోని కరువు పరిస్థితిపై చర్చ

## (అనుబంధం-2 రెవిన్యూ మంత్రి గారి వివరణ)

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో కరవు చాలా తీవ్రంగా ఉంది. దానిపైన మన శాసనమండలిలో చర్చను ప్రారంభించడానికి ప్రథమంగా నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్న 1128 మండలాల్లో సుమారు వేయి మండలాలల్లో తీవ్రమైన కరవు ఏర్పడిన పరి స్థితి మనందరికీ తెలిసిందే. వర్షాభావ పరిస్థితి విషయానికి వస్తే, మన రాష్ట్రంలో సగటున 940 మి.మీ. వర్షపాతం పడవలసి ఉంది. కాని ఈరోజున 40 శాతం తక్కువుగా పడిన విషయం మనందరికీ తెలిసిందే. అట్లాగే 15 జిల్లాల్లో 50 శాతం కంటే ఎక్కువుగా కరవు పరిస్థితులు కనపడుతున్నాయి. మరీ ముఖ్యంగా గుంటూరు, మెదక్, నల్గొండ జిల్లాల్లో 70 శాతం కంటే ఎక్కువుగా వర్షాభావ పరిస్థితి కనపడుతున్నది. అట్లాగే కృష్ణా, ప్రకాశం, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల్లో 62 నుండి 69 శాతం వర్షపాతం తక్కువుగా కనపడుతున్నది.

భూగర్భ జలాల విషయానికి వస్తే, 2008, జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా సగటున 9.98 మీటర్ల లోతులో ఉంటే, అది, 2009, జూన్ నెలకు వచ్చేసరికి 10.86 మీటర్లకు పడిపోయింది. మరీ ముఖ్యంగా విశాఖపట్టణం, ప్రకాశం, కడప జిల్లాల్లో మరో రెండు మీటర్ల లోతుకు పడిపోవడం జరిగింది. విశాఖ జిల్లాలో 2008 జూన్ నెలలో 6.35 మీటర్లో భూగర్భ జలాల లభ్యత ఉంటే, 2009 జూన్ వచ్చేసరికి 10.01 మీటర్లకు పడిపోయిన విషయం మనందరికీ నిపుణులు తెలియచేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కూడా దీని మీద ఇటీవల మాట్లాడుతూ, గత 50 సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా తీవ్రమైన కరవు ఏర్పడిందని అన్నారు. అది వాస్తవం అధ్యక్షా. ఈరోజు కన్న కొడుకులు తల్లిదండ్రులను మీకు తిండి పెట్టడం దండుగ అని చెప్పి బయటకు తరిమివేస్తున్నారు. అట్లాగే, కన్న కూతుర్లు కూడా తల్లుల్ని ప్రాణం బొందిలో ఉండగానే, కాటికి తీసుకునిపోవడం జరుగుతున్నది. అట్లాగే తల్లులు కూడా తమ కన్నబిడ్డల్ని చంపేసి, వారు కూడా చనిపోయే దారుణమైన పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉంది. పశువులకు పశుగ్రాసం దొరక్క, పాల లభ్యత కొరవడి, పాలను కూడా బ్లాక్‌లో అమ్ముకునే దారుణమైన పరిస్థితి రాష్ట్రంలో తలెత్తింది. ఈరోజున వర్షాలు లేక కాలువల్లో నీళ్లు లేక , భూగర్భ జలాల మట్టాలు విపరీతంగా కిందకు పడిపోయి, భూగర్భ జలాలు ఉన్నా, కరెంట్ లేక రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయి. అట్లాగే లక్షలాది ఎకరాల్లో పంటలు వేసుకోలేక రైతులు అనేక ఇబ్బందులు పడటం జరుగుతోంది. ఈ ఇబ్బందులు తట్టుకోలేక, అప్పుల బాధలతో, గత 50 రోజుల్లో మన రాష్ట్రంలో సుమారు 160 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం మనందరికీ తెలిసిందే. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంటే, ముఖ్యమంత్రిగారు ఈ ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లల్లో కేవలం 20 మంది మాత్రమే కరవు పరిస్థితుల వల్ల చనిపోయారని చెప్పడం చాలా దురదృష్టకరం. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగారు, అలాగే మంత్రి వర్గం గాని కరవు ప్రకటన చేయమని చెప్పినా నిర్లక్ష్య భావంతో కరవు ప్రకటన చేయకుండా, రాష్ట్రంలో ఏ మాత్రం కరవు లేదనే విధంగా వ్యవహరిస్తున్నారు. సకాలంలో వర్షాలు కురవని కారణంగా, ఈరోజు రైతులు తాము వేసుకున్న పంటల్ని తగులబెట్టుకుంటున్న విషయాన్ని మనం టి.వి.ల్లో, పత్రికల్లో చూస్తున్నాం, ప్రత్యక్షంగా మన ప్రాంతాల్లో చూస్తున్నాము. మహబూబ్‌నగర్ జిల్లా, నవాబుపేట మండలంలోని దంతపూర్ గ్రామానికి చెందిన అనంతయ్య అనే రైతు తన పొలంలోనే చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అదే విధంగా నిజామాబాద్ జిల్లా, నవీపేట మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన పోశెట్టి అనే రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మన వ్యవసాయ శాఖ మంత్రిగారి స్వంత నియోజకవర్గమైన అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గ ం నియోజకవర్గానికి చెందిన సుజాత అనే ఒక ఎంపిటిసి సభ్యురాలు, 26 ఎకరాల ఆసామి ఈనాడు ఉపాధి హామి పథకం కింద రోజు వారి కూలీగా పనికి వెళుతున్నది. ఈ విషయాన్ని ఎవరో చెప్పనక్కర్లేదు. మన వ్యవసాయ శాఖ మంత్రిగారిని అడిగినా స్వయంగా చెపుతారు. ఈ విధంగా ఒక ప్రజాప్రతినిధి, 26 ఎకరాల ఆసామి ఈ విధంగా కూలీగా మారిందంటే, పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఆలోచించుకోవాలి.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కృష్ణా డెల్టా గురించి అందరికీ తెలిసిందే. ఆ డెల్టా కింద వరి సాగు బాగా చేస్తారు. రాష్ట్రంలోనే అన్నపూర్ణగా పేరు గాంచింది. కాని ఈనాడు కృష్ణా డెల్టాకు కూడా నీరు అందని పరిస్థితి ఉంది. అక్కడ ఇచ్చిన అరకొర నీరు సరిపోక, వేసుకున్న పంటలు ఎండిపోయి, రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికీ సుమారు అయిదు లక్షల ఎకరాల్లో నాట్లు పడక తీవ్రమైన ఇబ్బందులు పడటం జరుగుతోంది. ఒక్క కృష్ణా డెల్టాలోనే పరిస్థితి ఈ రకంగా ఉంటే, మొత్తం రాష్ట్ర పరిస్థితి ఎలా ఉంటుందో మనం ఒకసారి సీరియస్‌గా ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

ఇటీవలనే టి.వి.ల్లో, పత్రికల్లో చూశాం. కర్ణాటక ముఖ్యమంత్రి యడ్యూరప్పగారు కృష్ణా పరివాహక ప్రాంతంలో 250 టి.ఎం.సి.ల మిగులు జలాలతో ఆల్మట్టి, నారాయణపూర్ వంటి ప్రాజక్టులు కళకళలాడుతుంటే, ఆ ఆనందాన్ని తట్టుకోలేక ఆయన ఆ ప్రాజక్టుల దగ్గరకు వెళ్లి కృష్ణా నదికి వాయనాలు ఇచ్చి వచ్చారు. కాని ఇక్కడ మన వాళ్లు కర్ణాటక రాష్ట్రంలోని అక్రమ ప్రాజక్టుల నిర్మాణాన్ని అడ్డుకోలేక, మన కృష్ణా పరీవాహక ప్రాంతానికి రావలసిన జలాల్ని తీసుకుని రాలేకపోతున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రిగారేమో మిగులు జలాల్ని చూసి ఆనందంతో వాయనాలు ఇస్తే, మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు మాత్రం కృష్ణా జలాలకు తిలోదకాలు ఇచ్చి వేయడం జరిగింది. ఇంతకంటే బాధాకరమైన విషయం ఇంకొకటి ఏముంటుంది అధ్యక్షా? కరవును ఎందుకు ప్రకటించరు? కరవు ప్రకటించడానికి మాకుండే కారణాలు మాకున్నాయి, రాష్ట్రంలో కరవు అంత తీవ్రంగా లేదు, ఈ నెలాఖరు వరకు చూస్తాం, వచ్చే నెల వరకు చూస్తాం అంటూ కరవు ప్రకటించడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోంది.

అధ్యక్షా, నిన్ననే న్యూ ఢిల్లీలో సోనియా గాంధీ అధ్యక్షతన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. అందులో దేశంలో కరవు తీవ్రంగా ఉందని చెప్పి ప్రకటించడం జరిగింది. ఏ స్థాయిలో కరవు ఉందంటే, ఇటీవల కాలంలో ఎప్పుడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎం.పి.లను, ఎమ్.ఎల్.ఏ.లను, ఎమ్.ఎల్.సి.లను తమ జీతాల్లో 20 శాతం కరవు చందాలుగా ఇవ్వాలని చెప్పి ఆమె ప్రకటించడం జరిగింది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కూడా కరవు సహాయక చర్యల్లో పాల్గొనమని చెప్పడం జరిగింది. అధ్యక్షా, మన దేశ ప్రజల మీద, మన రాష్ట్ర ప్రజల మీద ఒక (*) ఇంత ప్రేమ, అభిమానం ఉంటే ...............

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం మరియు అంతరాయం)

మ.12.00

<u>సభా కార్యక్రమము</u>

<u>రాష్ట్రంలో నెలకొన్న కరువుపై లఘుచర్చలో దొర్లిన కొన్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యలు గురించి</u>

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)
(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

(కాంగ్రెస్ సభ్యులు, తెలుగుదేశం సభ్యులు వెల్ వద్దకు వచ్చారు)

MR. CHAIRMAN: Please go to your seats. I am not allowing anybody....

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, ఆయన ( శ్రీ పాలడుగు వెంకట్రావు ) మా సభ్యులను ఉద్దేశించి (*) అని అన్నారు. ఒకసారి కాదు రెండు సార్లు అన్నారు. సర్, ఇదేమిటని అడిగితే, ఖచ్చితంగా అంటానని అంటున్నారు. ఇదేనా సభా మర్యాద ?

(సభలో సభ్యులందరూ లేచి నిలుచున్నారు)

---

(*) Expunged as ordered by the chair.

((*) అనే మాటలను విత్‌డ్రా చేసుకోవాలని తెలుగుదేశం సభ్యులు, (*)అనే మాటను విత్‌డ్రా చేసుకోవాలని కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేస్తూ, వెల్‌లో నిలుచున్నారు)

MR. CHAIRMAN: Please go to your seats....Please take your seats. Narsa Reddy Garu, please go to your seat.....

(INTERRUPTIONS FROM THE MEMBERS)

MR. CHAIRMAN: The House is adjourned for 15 minutes

(The House then adjourned at 12.05 p.m. to meet after 15 Minutes)

మ.1.50

(సభ తిరిగి మ.1.55 ని.లకు ప్రారంభమైనది.
గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

<u>సభాకార్యక్రమము</u>

<u>రాష్ట్రంలో నెలకొన్న కరవుపై లఘుచర్చలో దొర్లిన కొన్ని అభ్యంతరకమైన వ్యాఖ్యల గురించి **(కొనసాగింపు)**</u>

(గౌరవ తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి ' వీ వాంట్ జస్టీస్అని ' నినాదాలు చేయసాగారు)

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : పాలడుగు వెంకట్రావుగారు మాట్లాడినదానికి క్షమాపణ చెప్పాలి.

(అంతరాయం)

MR. CHAIRMAN: I am not allowing you.

(గౌరవ తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి క్షమాపణ చెప్పాలని నినాదాలు చేయసాగారు)

MR. CHAIRMAN: Please hear me first. I am not allowing anybody. Please take your seats. You cannot waste the time of the House in this way.

(INTERRUPTIONS)

You are deliberately doing this. You are most disobeying. Please take your seats. I am going to give a Ruling on this.

(INTERRUPTIONS)

---

(*) Expunged as ordered by the Chair

That is why I am giving my Ruling. You are wasting the time of the House. Please take your seats. ఇది ఏమిటి? మీ ఇష్టం వచ్చినట్లా? ఇది వీధి సభనా? పెద్దల సభనా? ఏమిటీ, మీరు చేసేది? ఇది అరవడానికా? ఇది పెద్దల సభనా, వీధి సభనా? ......

(INTERRUPTIONS)

You are not allowing me to give my Ruling. Please take your seats. This is nothing but a plan to disturb the House. I have come with my Ruling. Let me give my Ruling first, after that you can say whatever you want.

(INTERRUPTIONS)

You don't want to hear my Ruling also? I cannot conduct the House like this. Nobody can conduct the House like this. If you want to settle your scores, you can settle it outside the House but not in the House. The House is guided by certain Rules and Procedures.

## రాష్ట్రంలోని కరువుపై లఘుచర్చలో దొర్లిన కొన్ని అభ్యంతరకమైన వ్యాఖ్యలపై గౌ. ఛైర్మన్ గారి రూలింగ్

I have gone through the proceedings. Sri Y.V.B. Rajendra Prasad, Member of Legislative Council, while participating in the Short Discussion on prevailing Drought situation in the State has made certain unwarranted references to Smt. Sonia Gandhi. Smt. Sonia Gandhi is a senior parliamentarian, Hon'ble Chairperson of United Progressive Alliance Government at the Centre and she is also the President of All India Congress Committee. She is very much the citizen of India and most popular national leader.

The general rules of debate in the Legislative Council and also the established parliamentary conventions / practices require that the Members while participating in the debate should adhere to certain guidelines. One of the important guidelines laid down for the debate is that the Members should not make any allegations or aspersions on persons of high authority. The words used by the Member while participating in the discussion should not be defamatory or incriminatory or derogatory in nature. Further, no references can be made to persons who are not the Members of the House. When such unfounded allegations are made, it is quite natural that the Members of the other side would react.

Therefore, I am expunging the allegations and counter allegations made by the Members from both sides from the records.

Now, the House is adjourned to meet at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 2.00 p.m., to meet again at 10.00 a.m., Friday, the 21st August, 2009)